తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 310 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఫిబ్రవరి 17, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## కలెక్టర్లు ఏసీ రూమ్లలకే
# పరిమితం..!

- పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- స్పీచ్ స్ట్రోలింగ్ పాయింట్స్. గోపాలకృష్ణ అనుభవాలను ఈ పుస్తకం
- నిక్షిప్తం చేయడం సంతోషంగా ఉందన్నారు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** ఆరు దశాబ్దాల తన అనుభవాన్ని నిక్షిప్తం చేయడం పెద్ద టాస్క్ అన్నా రు. ఏదైనా కొనవచ్చు కానీ ఎక్స్పీరియన్స్ ను కొనలేం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సివిల్ సర్వెంట్స్ అందరికీ ఈ పుస్తకం ఒక దిక్సూచిగా ఉంటుందని భావిస్తున్నా నని పేర్కొన్నారు.ఆనాటి నుంచి ఈనాటి వరకు దేశంలో వేగంగా జరిగిన మార్పులకు ఆయన ప్రత్యక్ష సాక్షి వివరించారు. ఈసందర్భంగా ముగ్గురు వ్యక్తులను మనం గుర్తు చేసుకోవాలి శంకరన్, శేషన్, మన్మోహన్ సింగ్ ,నిబద్ధతతో పనిచేసిన గొప్ప అధికారి శంకరన్ ,పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి శేషన్ .దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.వారి అనుభవాల నుంచి సివిల్ సర్వెంట్స్ ఎంతో నేర్చుకోవాల్సి ఉంది సూచించారు. గతంలో అధికారులు రాజకీయ నాయకులు అంశాలను ప్రస్తావిస్తే అందులోని వివరాలు 2లో




# రాహుల్ గాంధీ ముస్లిం

- రాజీవ్ గాంధీ హిందువే కాదు
- ఆయన తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ
- ఫిరోజ్ పూర్వీకులు ముస్లిం సంతతికి చెందిన వారు
- రాజీవ్ గాంధీ భార్య సోనియా ఇటలీ దేశ క్రైస్తవురాలు
- మరి రాహుల్ గాంధీ హిందువు ఎట్లా అవుతారు?
- కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఇస్తే...అందులో 10 శాతం ముస్లింలకు పోతాయి
- ఈ లెక్కన బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగినట్లే
- బీసీలను తగ్గించి మోసం చేసేందుకే కాంగ్రెస్ కులగణన పేరుతో కుట్ర చేస్తోంది
- కాంగ్రెస్ నేతలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్

# పేదల బతుకులు ప్రభుత్వానికి పట్టవా....!?

- ధరల స్థిరీకరణ మార్కెట్ కేంద్రాలు చేపట్టాలి
- అడ్డగోలుగా పెరిగిపోతున్న నిత్యవసర సరుకుల ధరలు
- ఆర్థిక అవస్థలు పడుతున్న వినియోగదారులు
- కల్తీ సరుకులతో అనారోగ్యం పారిన పడుతున్న ప్రజలు
- సామాన్యులకు అందుబాటు ధరలో ఉండే విధంగా ప్రభుత్వాలు చూడాలి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** పేద ప్రజల నిత్యవసర సరుకుల తయారీదారులు రోజురోజుకు అడ్డగోలుగా రేట్లు పెంచడంతో సామాన్యుల నడ్డి విరుగుతుంది. అటు కొనలేక ఇటు తినలేక ఖాళీ కడుపులతో జీవనం కొనసాగించే స్థితికి మధ్యతరగతి ప్రజలు నలిగిపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై నియంత్రణ లేకపోవడంతో సామాన్య ప్రజలపై విపరీతమైన భారం పడుతుంది. వంట నూనె మొదలుగా ప్రతి నిత్యావసర వస్తువు ధర గంటకో రకంగా రోజుకో రేటు పెరుగుతుండడం వలన సగటు వినియోగ దారుల ఆర్థికఅవస్థలు తీవ్రతరమవుతున్నాయని సాక్షాత్తు వివరాలు 2లో



## లండన్‌లో వృక్షార్చనతో కెసిఆర్‌కు
# జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 16(తెలుగు వెలుగు):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం శుభసందర్భాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ జనరల్ సెక్రటరీ, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేపట్టిన వృక్షార్చనలో ఎఫ్డీసి మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం కుటుంబసమేతంగా ఆదివారం పాల్గొని లండన్‌లో మొక్కలు నాటారు. కెసిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భగవంతుని ఆశీస్సులతో వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్టు అనిల్ కూర్మాచలం తెలిపారు. అందరూ వృక్షార్చనలో పాల్గొని 'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి' విజయవంతం చేయాలని కోరారు. పచ్చదనం కోసం మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ చేస్తున్న కృషి చాలా గొప్పదని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని అనిల్ పిలుపునిచ్చారు. రాబోయే తరాలు సంతోష్‌ని వివరాలు 2లో

# స్థానిక పోరులో మారనున్న రిజర్వేషన్

- కొత్త రిజర్వేషన్ ఏముంటుందో అని ఆశావహుల్లో ఆసక్తి
- ప్రజలతో మమేకమయ్యేందుకు పంథాను మార్చుకుంటున్న అభ్యర్థులు






## కులగణనపై ప్రజల్లో అవగాహన
# కల్పించిన బిసి కమిషన్

**హైదరాబాద్, 16(తెలుగు వెలుగు):**గతంలో కులగణనలో పాల్గొనని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిన దరిమిలా బిసి కమిషన్ పలు ప్రాంతాల్లో కులగణనలో పాల్గొనేలా ప్రోత్సమించేందుకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. కులగణనలో పాల్గొనని వారికోసం ఆదివారం ప్రారంభమైన కులగణన ఈ నెల 28 వరకు కొనసాగనుంది. దీంతో తొలిరోజు బిసి కమిషన్ జంట నగరాల్లో వివిధ బస్తీల్లో పర్యటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు పాత బస్తీ లోని చాంద్రాయణగుట్ట కుమ్మరిబస్తీలో ఇంటింటికీ వెళ్ళి కులగణన జరిగిందా? లేదా అనే సమాచారాన్ని సేకరించారు.ఇంతవరకు కులగణనలో పాల్గొనని వారు ఏ విధంగా నమోదు చేసుకోవాలో వివరించి చెప్పారు. సుమారు రెండు వందల కుటుంబాల వద్దకు వెళ్లి సమాచారం సేకరించగా అందులో 72 కుటుంబాల వారు తమ కులగణన వివరాలు సేకరించ లేదని వివరాలు 2లో

## భారత్‌కు అమెరికా
# భారీ షాక్

- మోడీ, ట్రంప్ సమావేశమైన కొన్ని రోజుల్లోనే ఈ పరిణామం
- భారత్‌కు అందిస్తున్న 21 మిలియన్ డాలర్ల సాయం నిలిపివేత
- మస్క్ సారథ్యంలోని డోజ్ ప్రకటన

**వాషింగ్టన్,ఫిబ్రవరి 16(తెలుగు వెలుగు):** అమెరి కా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లా దేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో వోటరు శాతం పెంపుద లకు ఇప్పటి వరకు అందజేస్తున్న 21 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని 'ప్రభుత్వ సామర్థ విభాగం' (డిఒజిఇ డోజ్) తాజాగా ఈ ప్రకటన చేసింది. ట్రంప్ క్రితం నెల డోజ్‌కు సారథిగా మస్క్‌ను ఎంపిక చేశారు. పాలన మెరుగుదల, వృథా ఖర్చుల కట్టడి బాధ్యత చేపట్టిన డోజ్ శనివారం 'ఎక్స్' పోస్ట్‌లో ఈ కోతలు ప్రకటించింది. అదే విధంగా బంగ్లాదేశ్‌ను




రాజకీయంగా బలోపేతం చేసే లక్ష్యంతో అమెరికా కేటాయిస్తున్న 29 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా డోజ్ నిలిపివేసింది. అంతర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే డోజ్ ఈ నిర్ణయం తీసుకున్నది.భారత్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ వివరాలు 2లో



# ప్రచండ భానుడి ప్రతాపం

- ఫిబ్రవరిలోనే ఏప్రిల్, మే నెలలో ఉష్ణోగ్రతలు
- భద్రాచలం, మహబూబ్‌నగర్‌లో 37 డిగ్రీలు
- 36 డిగ్రీలు దాటిన ఆదిలాబాద్, నిజామాబాద్, రామగుండం
- రానున్న రోజుల్లో పలు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు చేరే అవకాశం

**హైదరాబాద్,ఫిబ్రవరి 16(తెలుగు వెలుగు):** ప్రచండ భానుడి ప్రతాపానికి రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 37 డిగ్రీలకు చేరుకుంది. మరికొన్ని చోట్ల 35 డిగ్రీలకు పైగానే నమోదవుతుంది. అయితే ఇంకా ప్రజలను హడలెత్తించే బులిటెన్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది. వచ్చే వారం నుంచి చాలా ప్రాంతాల్లో 38 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ఫిబ్రవరిలోనే మే నెలలో వచ్చే ఎండలను ప్రజలు తట్టుకోవాల్సిన పరిస్థితి వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## కలెక్టర్లు ఏసీ రూమ్లలకే పరిమితం..!

(మొదటి పేజీ తరువాయి)

లోతుపాతులు, లాభ నష్టాలను వివరించేవారు తెలిపారు. కానీ ఈ రోజుల్లో ఎందుకో అది తగ్గిపోయింది.రాజకీయ నిర్ణయాలపై నాయకులకు అధికారులు విశ్లేషణ చేసి చెప్పాలి కానీ చెప్పలేకపోతున్నారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు.గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారు రాజకీయ నాయకుల కంటే ప్రజలు అధికారులను ఎక్కువ గుర్తుంచుకునేవారు.కానీ ఇప్పుడు కలెక్టర్లు ఏసీ రూముల్లోంచే బయటకు వెళ్లడం లేదు మండిపడ్డారు. అధికారుల ఆలోచనలో, విధానంలో మార్పు రావాలి నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందనారు.పేదలకు సాయం చేయాలన్న ఆలోచన అధికారులకు ఉండాలి అలాంటి వారే ప్రజల మనసులో ఎక్కువకాలం గుర్తుంటారు పేర్కొన్నారు.ఆ దిశగా రాష్ట్రంలో అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నా అభిప్రాయపడ్డారు.

## కులగణనపై ప్రజల్లో అవగాహన కల్పించిన బిసి కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. వారి ఇంటి నెంబర్లు తదితర వివరాలను, బిసి సంక్షేమ, మున్సిపల్ వార్డ్ అధికారులు నోట్ చేసుకుని, నమోదుకు తదుపరి చర్యలు తీసుకోనున్నారు. బిసి కమిషన్ చైర్మన్ తో పాటు బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆశన్న, స్థానిక ప్రముఖులు వెంకటేష్, నరేష్, శ్యాం తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు. కాగా శాలివాహన నగర్, మలక్ పేటలో బిసి కమిషన్ సభ్యులు రాపోలు జయ ప్రకాష్, టిఎస్‌జిఓ కాలని, గచ్చి బౌలి లో సభ్యులు తిరుమలగిరి సురేందర్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పర్యటించారు.

## మేడ్చల్, శామీర్ పేట్ మెట్రో కారిడార్లలో జోరుగా సర్వే పనులు

**- ఈ నెలాఖరుకల్లా పూర్తి కానున్న ట్రాఫిక్ సర్వే, భూ సామర్థ్య పరీక్షలు: మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 16(తెలుగు వెలుగు):** జెబిఎస్ నుండి మేడ్చల్ (24 కి.మీ), జెబిఎస్ నుండి శామీర్ పేట్ (21 కి.మీ) మెట్రో కారిడార్‌లకు డిపిఆర్‌లు సిద్ధం చేయడానికి అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్‌ఎఎంఎల్) ఎండి ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. డిపిఆర్‌ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని ఆయనన్నారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్) చేయాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్‌లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు పరిశీలిస్తామని ఎన్‌విఎస్ రెడ్డి చెప్పారు.ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతు జీవాల జీవవైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి, రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు, భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలనుఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తామని తెలిపారు.ఇప్పటికే హెచ్ఎండిఎ, జాతీయ రహదారుల సంస్థ కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ జెబిఎస్ - మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జెబిఎస్ - శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల ఈ భూ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని జాగాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకుఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఈ అధ్యయనాలన్నీ పూర్తి చేసి మర్చినెలా ఖరుకు శంషాబాద్ విమానాశ్రయం - ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డిపిఆర్ లను సంపూర్ణ స్థాయి లో రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి సమర్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డిపిఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి వెల్లడించారు.

# రాహుల్ గాంధీ ముస్లిం

**● రాజీవ్ గాంధీ హిందువే కాదు ● ఆయన తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ ఫిరోజ్ పూర్వీకులు ముస్లిం సంతతికి చెందిన వారు ● రాజీవ్ గాంధీ భార్య సోనియా ఇటలీ దేశ క్రైస్తవురాలు ● మరి రాహుల్ గాంధీ హిందువు ఎట్లా అవుతారు? ● కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి ● 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఇస్తే...అందులో 10 శాతం ముస్లింలకు పోతాయి ● ఈ లెక్కన బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగినట్లే ● బీసీలను తగ్గించి మోసం చేసేందుకే కాంగ్రెస్ కులగణన పేరుతో కుట్ర చేస్తోంది ● కాంగ్రెస్ నేతలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్: రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా" ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ దాదాపు రెండు గంటలకుపైగా అక్కడే గడిపారు. ప్రతి స్టాల్ ను సందర్శిస్తూ స్వదేశీ ఉత్పత్తులను తిలకించారు. స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...ఇయాళ కాంగ్రెస్ నేతల మాట్లాడిన మాటలు టీవీల్లో చూసిన. తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందని, రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందువేనని ఇయాళ కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరం. అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా అవుతాడు. రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ మతస్థుడు. పర్సియాలోని ముస్లిం సంతతికి చెందిన వాళ్ల పూర్వీకులు ఇండియాకు వచ్చి పార్శీలుగా మారారు. ఫిరోజ్ జహంగీర్ ఖాన్ మతమే రాజీవ్ గాంధీకి వర్తిస్తుంది. కాబట్టి రాజీవ్ గాంధీ అసలు హిందూ కానేకాదు. ముస్లిం మూలాలున్న పార్శీ మతస్తుడు. టెన్ జన్ పథ్ లోని రాహుల్ గాంధీ కుటుంబానికి కులం, మతం, జాతి, దేశం లేదు... కానీ మోదీ పక్కా ఇండియన్. మోదీకి విదేశీయులే సాష్టాంగ నమస్కారం చేస్తున్నారు. విదేశాల్లో ప్రతి భారతీయుడు గర్వంగా ఇండియన్ ఇని కాలర్ ఎగరేసి తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నారు.బీసీ కుల గణన పేరుతో హిందువులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఒక వర్గానికి, మతానికి కొమ్ము కాసేందుకు కాంగ్రెస్ నేతలు బీసీల జనాభా తగ్గించే కుట్ర చేస్తున్నరు. 10 శాతమున్న ముస్లింలను బీసీల్లో కలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి... అందులో 10 శాతం ముస్లింలకే చెందుతాయి. ఈ లెక్కన బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయి. మరి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీరువల్ల బీసీ న్యాయం కంటే అన్యాయం ఎక్కువ జరుగుతోంది. మహారాష్ట్రలో మాదిరిగా మత మార్పిడులు, లవ్ జిహాదీలపై చట్టం తీసుకురావాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అట్లాంటి చట్టమే తెలంగాణలోనూ తీసుకురావాలి. అంతే తప్ప ముస్లింలను బీసీ జాబితాలో కలిపి కేంద్రానికి పంపితే... ఆ జాబితాను కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ఇందులో ఎలాంటి మొహమాటం లేనేలేదు. హిందూ ధర్మ సమాజం కోసం నిరంతరం పనిచేస్తాం. మమ్మల్ని మతతత్వ వాదులుగా ముద్రవేసే భయపడే ప్రసక్తే లేదు. ఇకనైనా బీసీ జాబితాలో నుండి ముస్లింల జనాభాను తీసేసి కేంద్రానికి పంపిస్తే తప్పనిసరిగా ఆ జాబితా ఆమోదం పొందేలా చేస్తాం...

## లండన్‌లో వృక్షార్చనతో కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఖచ్చితంగా గుర్తుపెట్టుకుంటాయని, 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా చరిత్రలో నిలిచిపోతుందని అనిల్ కూర్మాచలం పేర్కొన్నారు.ఆస్ట్రేలియాలోని బ్రిస్బెన్ నగరంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ క్వీన్స్ ల్యాండ్ కన్వీనర్ విన్నీ తుమకుంట అధ్వర్యంలో సభ్యులందరు ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు చేసి, వృక్షార్చనతో అభిమానుల మధ్య కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నీ తూముకుంట మాట్లాడుతూ, అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా తెలంగాణను నిలిచిన కెసిఆర్ ధీర్ఘాయుష్యుతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వాలని ఆకాంక్షించారు. వృక్షార్చన కార్యక్రమంలో తరుణ్ కొండం,రవి బతుక, శ్రీవేకర్ రెడ్డి పుల్యాల,రాజేష్ గుట్ట,రాకేష్ కాస, సంతోష్ రెడ్డి, మధు, శ్రీనివాస్ ఏలిజాల,యుగేందర్ రెడ్డి, రవి యాదవ్‌లు పాల్గొని మొక్కలు నాటారు.**ఆక్లాండ్‌లో...** న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్ చేశారు. తెలంగాణ అభివృద్ధిలో కెసిఆర చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ప్రసంగాలు చేశారు. కెసిఆర్ దార్శనికత, నాయకత్వం, తెలంగాణ రూపకల్పనపై జరిగిన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలు న్యూజిలాండ్‌లోని తెలుగువారిలో సమైక్యత, తెలంగాణ పట్ల ప్రేమను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమం న్యూజిలాండ్ బిఆర్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు రామా రావు, కిరణ్ పొకల, ప్రధాన కార్యదర్శి అరుణ్ ప్రకాశ్ న్యూజిలాండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ న్యూజిలాండ్ సీనియర్ నాయకుడు కళ్యాణ్ రావు నాయకత్వంలో నిర్వహించారు. బిఆర్ఎస్ సభ్యులు ప్రకాశ్ బిరాదార్, సుధీర్ బాబు రాచపల్లి, డా. మోహన్ రెడ్డి, పీ.వి.ఎన్ రావు, మరియు శ్రీనివాస్ పుదారి వంటి నాయకులు పాల్గొన్నారు.

## భారత్‌కు అమెరికా భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

స్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో అమెరికా ఇప్పటి వరకు ఈ గ్రాంట్ అందజేస్తోంది.డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. స్పేస్ ఎక్స్ సిఇఒ మస్క్ కూడా ఇటీవల తన ముగ్గురు పిల్లలతో సహా తన కుటుంబంతో కలసి మోడీతో భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ, ఇంధన శక్తి రంగాల్లో అవకాశాలపై ఉభయులూ చర్చించుకున్నారు. భారత్, యుఎస్‌లలో సుపరిపాలనకు కృషిపై వారు పత్రాలు మార్చుకున్నారు. కాగా, బడ్జెట్‌లో కోతలు లేకపోతే అమెరికా దివాలా తీస్తుందని మస్క్ ఇటీవల పలు మార్లు నొక్కి చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో కోత విధించడం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌లకు అందజేస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఆమెరికా తాజా నిర్ణయంతో మరికొన్ని దేశాలకూ సాయం నిలచిపోనున్నది.

## ప్రచండ భానుడి ప్రతాపం

(మొదటి పేజీ తరువాయి)



ఏర్పడింది. పగటి ఉష్ణోగ్రతలు క్రమేణా తారాస్థాయికి చేరుకుంటుంటే రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతూ ప్రజలను ఉక్కపోతకు గురిచేస్తున్నాయి. ఆదివారం వాతావరణ శాఖ నమోదు చేసిన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలంలో 37 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 37 డిగ్రీలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైతే, ఆదిలాబాద్‌లో 36.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 36.1, రామగుండంలో 36 డిగ్రీలు నమోదైంది. హన్మకొండలో 35 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35.4, ఖమ్మంలో 35.4, హయాత్‌నగర్, రాజేంద్రనగర్‌లో 34, మెదక్ 33.8, నల్గొండ 33.5, పటాన్‌చెరులో 32.7 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.**ఈ నెల 22 వరకు 38 డిగ్రీలకు చేరే అవకాశం...** వాతావరణ శాఖ అందించిన వివరాల ప్రకారం ఈ నెల 22 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలకు చేరుకుంటుందని తెలిపింది. హైదరాబాద్‌లో 36 నుంచి 37 డిగ్రీలకు, రామగుండంలో 36 నుంచి 38 డిగ్రీలకు, ఆదిలాబాద్‌లో 36 నుంచి 37 మధ్య, నిజామాబాద్‌లో 36 నుంచి 38 మధ్య, ఖమ్మంలో 37, హన్మకొండలో 32 నుంచి 34 వరకు, మెదక్‌లో 34 నుంచి 37 వరకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో రానున్న ఐదారు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపింది. ఏప్రిల్, మే రాక ముందే ఆ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగిపోతుంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.కాగా, పగటి ఉష్ణోగ్రతలకు, రాత్రి ఉష్ణోగ్రతల నడుమ చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. గరిష్ట ఉష్ణోగ్రత 34 డిగ్రీల నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదైతే, కనిష్ట ఉష్ణోగ్రత 18 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతోంది. గాలిలో తేమ ఉదయం 42 శాతం, మధ్యాహ్నం 12 శాతం నమోదవుతోంది. గాలిలో తేమ శాతం తగ్గిపోయి చెమటలు పడుతుండటంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరో మూడు నాలుగు రోజులపాటు జిల్లాలో వాతావరణ పరిస్థితులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## పేదల బతుకులు ప్రభుత్వానికి పట్టవా....!?

(మొదటి పేజీ తరువాయి)

పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. గత నాలుగు నెలల నుండి నూనెతో బాటుగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపాయి మారకం విలువ తగ్గిపోవడం వలన ద్రవ్యోల్బణంతో రేట్లు మరింత పెరుగు తున్నాయన్నారు. దిగుమతి సుంకం అధికం కావడం వలన సామాన్యులకు ధరలు అందుబాటు లోకి రావడం లేదన్నారు. చమురు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ వాటిపై జి ఎస్ టి తగ్గించక పోవడం విద్యుత్ భారాలు రోడ్డు రవాణా రైల్వే ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ఎక్కువవ్వడం వలన నిత్యావసరాల రోజువారీ ఆహార వస్తువుల ధరలు ప్రతి నెల పెరుగుతూనే ఉన్నాయన్నారు. పెరిగిన ధరలతో ఆహార వస్తువుల రేట్లు పెంచుతుండడం వలన విక్రయం తగ్గిపోతున్న కారణంగా కల్తీ సరుకులు వినియోగిస్తున్న దుస్థితి ఎక్కువయ్యిం దన్నారు. అధిక ధరలు వెచ్చించలేక నాణ్యత కరువైన ఆహారంతో కొనుగోలు శక్తి కోల్పోతున్న ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ధరల స్థిరీకరణ చేపట్టాలని ప్రతి మార్కెట్ లో ప్రభుత్వ ధరలకు అమ్మకాలు చేసే కేంద్రాలు ఏర్పాటు చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేస్తూ పత్రికలకు ప్రకటన విడుదల చేసారు. ధరల పెరుగుదల తీరుపై ప్రజలతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. ప్రభుత్వాలు చర్య తీసుకుని తిరుగుతున్న ధరలను నియంత్రించి సామాన్యులకు అందే విధంగా ధరలు ఉండాలని ప్రభుత్వాలు డిమాండ్ చేస్తున్నారు. కల్తీ చేస్తున్న వ్యాపారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్థానిక పోరులో మారనున్న రిజర్వేషన్

**● కొత్త రిజర్వేషన్ ఏముంటుందో అని ఆశావహుల్లో ఆసక్తి**

**● ప్రజలతో మమేకమయ్యేందుకు పంథాను మార్చుకుంటున్న అభ్యర్థులు**




**హైదరాబాద్,ఫిబ్రవరి 16(తెలుగు వెలుగు):** స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారనుండటంతో ఆశావహుల్లో సమీకరణాలు మారనున్నాయి. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు గత ప్రభుత్వం రెండు దఫాలకు వర్తించేలా పంచాయతీరాజ్ చట్టం (2018) తీసుకొచ్చినా డిసెంబరులో నిర్వహించిన శాసనసభ సమావేశాల్లో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు- 2024కు ఆమోదం లభించడంతో ఒకే దఫా మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంది. అయితే డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, త్వరలోనే ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందని ఆశావహులు భావించారు. కానీ వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థనలకు పరిగణలోకి తీసుకుని రెండో విడత కులగణన సర్వే నిర్వహించాలని నిర్ణయించింది.ఈ నేపథ్యంలో ఎన్నికలు కొంత కాలం పాటు వాయిదా పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లు ఇతర అంశాలకు సంబంధించి హైకోర్టులోనూ కేసు విచారణ సాగుతున్న విషయం తెలిసిందే. న్యాయస్థానానికి ఆయా విషయాలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించింది. కులగుణనలో రెండోవిడతలో వివరాల సేకరణ, పరిశీలన, ఆ తర్వాత కేబినెట్ భేటీలో సమగ్ర నివేదిక ఆమోదం, అనంతరం అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించేలా బిల్లు పెట్టి కేంద్రానికి, పార్లమెంట్‌కు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.**ఆశావహుల్లో తర్జనభర్జన...** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదివరకు ఉన్న రిజర్వేషన్ ఉండకపోవచ్చు. జెడ్‌పి చైర్మన్ నుంచి సర్పంచ్ స్థానాల వరకు రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్ల కేటాయింపుల్లో తొలుత ఎస్‌టిలకు రిజర్వు స్థానాలు కేటాయిస్తారు. ఎస్‌టి తరువాత ఆ స్థానంలో రొటేషన్ పద్ధతిలో ఎస్‌సి,అనంతరం బిసికి రిజర్వు చేస్తారు. అయితే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉంది. న్యాయస్థానం ఇచ్చే మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ ఉండనున్నది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ మారనుండటంతో పోటీకి ఆసక్తి ఉన్న అభ్యర్థులలో కొత్త రిజర్వేషన్ ఏముంటుందో అనే ఆసక్తి నెలకొంది. రిజర్వేషన్‌పై స్పష్టత లేకపోవడంతో ఆశావహులు తర్జనభర్జన పడుతున్నారు. రిజర్వేషన్లు మారనుండటంతో చాలామంది ఆశావహులు ప్రజలతో మమేకమయ్యేందుకు తమ పంథాను మార్చుకుంటున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ఇతర పనులతో ఆశావహులు ప్రజలకు దగ్గరవుతున్నారు. ఇంకొందరు పార్టీ పరంగా బరిలోకి దిగేందుకు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నారు.**ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమైన పిఆర్, ఎస్‌ఇసి...** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల పనుల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఇసి) పూర్తిస్థాయిలో నిమగ్నమైంది. జిల్లాలు, మండల స్థాయిలో పోలింగ్ కేంద్రాలను గుర్తించి దానికి సంబంధించిన జాబితాలను జిల్లా, మండల కేంద్రాల్లో ప్రచురించారు. రాష్ట్రవ్యాప్తంగా 570 జెడ్‌పిటిసి, 5,817 ఎంపిటిసి స్థానాల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు ప్రకటించారు. అలాగే ఓటర్ల జాబితాకు సంబంధించిన కసరత్తు సాగుతోంది.ఎన్నికలు వాయిదా పడుతున్నాయనే భావనలో ఉండొద్దని, ఆయా పనులకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని అధికారులు, సిబ్బందికి పంచాయతీరాజ్ కమిషనర్ సృజన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు కలెక్టర్లతో సమావేశాలు నిర్వహించడంతోపాటు ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, సిబ్బందికి శిక్షణ తదితరాలన్నీ పూర్తిచేశారు. ఎప్పుడు ఎన్నికల షెడ్యూల్ వచ్చినా వెంటనే ఎన్నికల విధుల్లో దిగేందుకు సిద్ధంగా ఉండేలా సన్నద్ధమై ఉండాలని కమిషనర్ సృజన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఏవి ముందు నిర్వహించాల్సి వచ్చినా, అందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధమై ఉండాలని సూచించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ కు చెందిన వేముల వారి వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కూకట్ పల్లీ అశోక్ గార్డెన్స్ లో జరిగిన వేముల కేశవులు సాగర్ , భాగ్యమ్మ దంపతుల కుమారుడు అశోక్ సాగర్, కోడలు రితిక వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు పాల్గొని నూతన వధూవరులకు శుభాభినందనలు తెలియజేసి కలకాలం సంతోషంగా, ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ



**కొడిమ్యాల:ఫిబ్రవరి16(తెలుగు వెలుగు):** టీయూడబ్ల్యూజే హెచ్ 143 కొడిమ్యాల మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు.జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూర్ల రమేష్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువతో సత్కరించారు. వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

## నాగర్ కర్నూల్ సగర శంఖారావానికి తరలి వెళ్లిన జగద్గిరిగుట్ట సగర సంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఆదివారం జరిగిన సగర శంఖారావం మహాసభకు జగద్గిరిగుట్ట సగర సంగం నుండి పెద్ద ఎత్తున సగర సంగం నేతలు సభ్యులు తరలి వెళ్లారు. జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం జగద్గిరిగుట్ట నుండి మూడు బస్సుల్లో 10 కార్లలో దాదాపు 250 మంది వరకు సగర కులస్తులు నాగర్ కర్నూల్ సగర శంకరావానికి భారీగా తరలి వెళ్లారు. జగద్గిరిగుట్ట ప్రధాన సంఘం తో పాటు సగర మహిళా సంఘం, సగర యువజన సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డీసెంట్ మొబైల్ షాప్‌ను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 తెలుగు వెలుగు :** వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి మెయిన్ రోడ్ లో వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సర్ఫరాజ్ నూతనంగా ఏర్పాటుచేసిన డీసెంట్ మొబైల్ షాప్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్,మొబైల్ షాప్ నిర్వాహకులు సర్ఫరాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వేతో వివాదాలు లేకుండా పరిష్కారానికి అవకాశం: జెసి చిన్న రాముడు





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** భూములు రీ సర్వే చేసే సమయం, భూ కొలతలు తీసుకునే సమయంలో తగిన ఆధారాలు చూపించి సర్వే సిబ్బందికి సహకారం అందించాలని తద్వారా ఎటువంటి వివాదాలు లేకుండా భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు అవకాశం ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు. ఆదివారం ఉదయం రంగంపేట మండలం డి. దొంతమూరు గ్రామంలో రీ సర్వే పై గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ లో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ మన భూమి మన భవిష్యత్ అని ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో భూముల రీ సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడుతూ భూమి పై రీ సర్వే కోసం కొలతలు తీసుకునే సమయంలో భూ యజమాని అందుబాటులో ఉండి సరిహద్దులు నిర్ణయించే విషయంలో సహకారం అందించాలని అన్నారు.తద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పరిష్కారం లభిస్తుందని చెప్పారు.ఈ సమయంలో రికార్డులను పరిశీలన చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. రీ సర్వే అనేది మన భూ హక్కు పత్రాలు బలమైన పునాది అన్న విషయాన్ని మరువరాదని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ కె అనసూయ, ఎంపీడీవో సాయిబాబా, డివిజనల్, మండల సర్వే అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నేడు పీజీఆర్ ఎస్ రద్దు: కలెక్టర్ ప్రశాంతి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (రాజమహేంద్రవరం, అనపర్తి):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి మధ్య పిజిఆర్ఎస్ సెషన్‌లకు సంబంధించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరగదని, ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న జిల్లాల కోసం ఎన్నికల కమిషన్ సూచనలు చెయ్యడం జరిగిందని ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 17 (నేడు ) పీజీఆర్ఎస్ రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను మీకోసం పోర్టల్ ద్వారా మీ సమీపంలో ఉన్న సచివాలయాల్లో అర్జీలను నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 27 వ తేదీన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం కోసం ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో సోమవారం పిజిఆర్ఎస్ సెషన్‌లు రద్దు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే (మార్చి 8) వరకు ఈ రద్దు అమలులో ఉంటుందని కలెక్టర్ ప్రశాంతి చెప్పారు.ఫిర్యాదుల నమోదు కోసం సమీపంలోని సచివాలయాన్ని సందర్శించవచ్చని ఎన్నికల కోడ్ ఎత్తివేయబడే వరకు ఫిర్యాదులను సమర్పించడానికి "మీకోసం" ఆన్‌లైన్ పోర్టల్‌ని ఉపయోగించడం జరుగుతుందని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ సమాచారాన్ని తెలియ చేయడం జరుగుతోందని కలెక్టర్ ప్రశాంతి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వ్యయ, ప్రయాసలకు లోనుకాకుండా ఉండేందుకు జిల్లా,డివిజన్, మండల స్థాయిలో పి జి ఆర్ ఎస్ నిర్వహించడం జరగనందున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అర్జీలు ఇవ్వడానికి కలెక్టరేట్, డివిజన్,మండల కేంద్రాలకు రావద్దని ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటా ప్రచారం



**కొడిమ్యాల:ఫిబ్రవరి16(తెలుగు వెలుగు):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కొడిమ్యాల పిఎన్ఆర్ టీం పీఆర్వో రేకులపల్లి సతీష్ రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున కొడిమ్యాల మండలంలోని పూడూరు,అప్పారావుపేట గ్రామంలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పరిచయం అక్కర్లేదని అందరికీ తెలిసిన వ్యక్తి ఎంతో కష్టపడి ఎదిగిన ఆయన విద్యా రంగంలో అందించిన సేవలు మరువ లేనివి అన్నారు.అనేక విద్య సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు,ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఆల్ ఫోర్స్ ఉట్కూరి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరుతూ గ్రాడ్యుయేట్స్ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీం విఎన్ఆర్ సభ్యులు శివ మనోజ్ సతీష్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్స్‌లో రాగం వివాహ మహోత్సవం

● వివిధ పార్టీల నేతలు







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రధమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్, జాగృతి సాయి వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 8.19 నిమిషాలకు ఈ జంట మూడుముళ్ల బంధంతో ఒకటి అయ్యారు. హైదరాబాద్ హైటెక్స్ లో వివాహమహోత్సవ వేడుకకు రాజకీయ నాయకులు ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు,ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులంతా విచ్చేసారు. పారిశ్రామిక దిగ్గజాలు ఈ వేడుకకు హాజరవుతుండడంతో భారీగా రక్షణ వలయాల్ని కూడా ఈ వేడుకల్లో ఏర్పాటు చేశారు. వేకువజాము 7 గం.ల నుంచే హైటెక్స్‌లో అతిధులతో పరిణయం హడావుడి మొదలైంది. ప్రముఖులంతా ఈ వివాహానికి హాజరయ్యి...వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియచేశారు. రాగం నాగేందర్ యాదవ్ వివాహానికి వచ్చిన ప్రముఖులను అందరినీ పలకరిస్తూ వివాహ వేడుకను అందంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయన అభిమానుల భారీ సంఖ్య రాకతో సందడి నెలకొంది. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపి రఘునందన్ రావు , ఎంపి కొండా విశ్వశ్వర్ రెడ్డి , పిఏసీ చైర్మెన్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , ఎంపి అనిల్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ , మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి , మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి హన్మంత్ రావు, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఎంబిసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ , మన్నే సతీష్ , ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్ పర్సన్ శివసేన రెడ్డి , తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ఇతర పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● పరివేద విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు . 22 సంత్సరాల తరువాత కలయిక ● ఆత్మీయ అలింగనాలు తో,ఆత్మీయ పాలకరింపుల తో ఉప్పొంగిన సంతోషం ● విద్య బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులకు గణమైన సన్మానం ● 22 సంవత్సరాల ఉపాధ్యాయుల స్పీచ్‌లతో ఉద్వేగమైన సభ ప్రాంగణం




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శంకర్ పల్లి :** వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు..పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా,మరికొంత మంది వ్యాపారం,ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఈరోజు పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువతో ఘనంగా సన్మానించారు. 50 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చెరడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్ లో ఉండాలంటూ.. ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ సెల్ఫోన్ల లో బంధించుకున్నారు.22 సంవత్సరాల నుండి ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొని ఏక్కడెక్కడో స్థిర పడి ఉన్నతమైన స్థానాలలో స్థిర పడ్డ విద్యార్థులు అందరూ ఒక్కదగ్గరికి రావడం ఎంతో గొప్ప మధురాను బూతులని ఉపాధ్యాయులు కొనియాడారు.వారు మాట్లాడుతూ.. 22 సంవత్సరాల తరువాత ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో ప్రాయాసతో కూడుకున్నదని, అందరినీ ఒక్కచోటికి చేర్చడానికి ఆర్గనైజింగ్ టీం చేసిన కృషిని అభివర్ణించలేమని అన్నారు.ప్రతి విద్యార్థికి తల్లిదండ్రులు మొదటి గురువులని, ఆ తర్వాతి స్థానం గురువులదేనని, గురువు నేర్పిన విద్యాబుద్ధులు విద్యార్థి జీవితానికి ఉన్నతమైన జీవనం కొనసాగించడానికి, జీవితంలో గొప్పగా స్థిరపడడానికి, సమాజంలో ఉన్నతంగా రాణించడానికి, ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. జీవితమనేది ఓ పెద్ద సముద్రమని సముద్రంలో ఈదడం ఎంత కష్టమో, అదేవిధంగా సంసార జీవితంలో ముందుకు సాగడం అంతే కష్టమని, కష్ట సుఖాలను, విజయ అపజయాలను, దాటుకుని సమాజంలో గౌరవప్రదంగా జీవనం కొనసాగిస్తూ, సమాజాభివృద్ధికి తోడ్పడాలని గురువులు అన్నారు.పర్వేద ఉన్నత పాఠశాలలో పనిచేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, అక్కడ చదువుకున్న విద్యార్థులు అందరూ మండల స్థాయి ర్యాంకులతో గ్రామానికి తమకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చారని ఆ మధురాని బూతులను మరువలేమని గురువులు కొనియాడారు.కార్యక్రమం లో టీచర్స్ అస్టావాదాని మలుగా అంజయ్య సార్,అనిల్ కుమార్ సార్, సంగారెడ్డి సార్, ఆనందం సార్ శ్రీనివాస్ సార్, శ్రీరాములు సార్, లక్ష్మయ్య సార్, సికిందర్ సార్, రవీందర్ రెడ్డి సార్,రాములు సార్, విజయ్ భాస్కర్ సార్ లు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.22 సంవత్సరాల తర్వాత తమను గుర్తుచేసుకొని తమని కార్యక్రమానికి పిలిచి గొప్పగా సన్మానం చేసి తమ ఆశీర్వాదం తీసుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని వారు తెలిపారు.22 సంవత్సరాల తర్వాత అందర్నీ ఏకతాటిపైకి తీసుకురావడానికి,కార్యక్రమాన్ని నడిపించడానికి శ్రమించిన బైడ్ల శ్రీనివాస్, ఎర్వగూడ శ్రీకాంత్,మోహన్ సాగర్, శివకుమార్, లక్ష్మినారాయణ, నర్సింలు, మాణిక్యం లకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**నెక్కొండ, ఫిబ్రవరి 16:** నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన పోశాల కవిత– జగన్ కూతురు రవళి –శ్రీనివాస్ ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకు మార్, మండల కాంగ్రెస్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహి పాల్ రెడ్డి, బొమ్మెర పోయిన రమేష్‌లు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## తాటిపెల్లి వారి వివాహ మహోత్సవానికి హాజరైన పెద్ది



**నెక్కొండ, ఫిబ్రవరి 16:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, సురేఖ, దంపతుల ఏకైక కుమార్తె స్వేత, అరవింద్, వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు, మరియు నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ రాము, సంగని సూరయ్య, ఆకుల శ్రీనివాస్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, జాటోత్ రమేష్ నాయక్, కట్కూరి నరేందర్ రెడ్డి, ఈదునూరి వెంకన్న, కారింగుల సురేష్, గడ్డం రమేష్, బొడ్డుపల్లి రాజు మాతంగి రాజు, ఈదునూరి శ్రీనాథ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో ముదిరాజ్ సంఘం నాయకులు





**షాద్ నగర్, ఫిబ్రవరి16:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ లో జరిగిన వివాహ మహోత్సవాలలో షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం పెద్దలు కార్యవర్గ సభ్యులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఇ సందర్భంగా ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు జంగయ్య నరసింహులు, చెట్ల కొండే కొండయ్య, పిట్టల అంజయ్య మరియు, షాద్ నగర్ తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్, యువ నాయకులు నీరటి వాసు 20 వార్డు సంఘం కార్యవర్గం తోటపల్లి లక్ష్మణ్, వేముల నర్వ రవి, వేముల నర్వ చిన్న నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు.

## మోత్కులగూడ గ్రామంలో నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, ఫిబ్రవరి16:** రంగారెడ్డి జిల్లా, నందిగామ మండలం, మోత్కూల గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట శ్రీశైలం నూతన నిర్మించిన ఇంటి గృహ ప్రవేశ శుభ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. నూతన గృహప్రవేశ శుభ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు జెట్ట శ్రీశైలం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# మన చుట్టూ ఉన్న ఏడు అద్భుతాలు

మన చుట్టూ అద్భుతాలతో పయనిస్తూ ఇంకెక్కడో ప్రాణం లేని వాటిని చూసి.ఇది చాలా అద్భుతమని ఆశ్చర్యపోతుంటాం!!**మన చుట్టూ ఉన్న 7 అద్భుతాలు... 1. తల్లి...** మనల్ని ఈలోకానికి పరిచయం చేసిన వ్యక్తి,మనకు జననం ఇవ్వడానికి మరణం దాకా వెళ్లివచ్చిన తల్లి 1వ అద్భుతం!**2. తండ్రి...** మన కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని తన కన్నీళ్లను దాచేస్తాడు.మన పెదవులపై చిరునవ్వును చూడాలని తన కష్టాలను దాచేస్తాడు.దుఃఖాన్ని తాను అనుభవిస్తూ,సంతోషాన్ని మాత్రమే మనకు ఇచ్చే తండ్రి 2వ అద్భుతం!... **3. తోడబుట్టిన వాళ్ళు..** మన తప్పులను వెనకేసు కురావాడానికి, మనతో పోట్లాడడానికి,మనకు నేను ఉన్నా అనే ధైర్యం ఇవ్వడానికి వచ్చే బంధమే వీళ్ళు.తోడబుట్టినవాళ్లు 3వ అద్భుతం! **4..స్నేహితులు...** మన భావాలను పంచుకోవడానికి, మంచి చెడు అర్థం అయ్యేలా చెప్పడానికి, ఏది ఆశించకుండా మనకు దొరికిన స్నేహితులు. 4వ అద్భుతం!**5. భార్య / భర్త...** ఈ ఒక్క బంధం కోసం అన్ని బంధాలనుఎదిరించేలా చేస్తుంది. కలకాలం తోడు ఉంటూ ఇన్నిరోజులు తోడు ఉన్న అన్ని బంధాలకంటే,ఈ బంధం ఇంకా గొప్పదని నిరూపిస్తుంది .భార్య/భర్త అర్థం చేసుకునేవారు దొరికితే 5వ అద్భుతం మన సొంతం!**6. పిల్లలు..** మనలో స్వార్థం మొదలవుతుంది.మన



పిల్లలు బావుండాలని పదే పదే మనసు ఆరాటపడుతుంది.వారి ఆలోచనలే ఎప్పుడూ చుట్టూ ఉంటాయి. వారికోసం మాత్రమే గుండె కొట్టుకుంటూ ఉంటుంది.వారి కోసం ఏదో ఒకటి త్యాగం చేయని తల్లి తండ్రులు అసలు ఉండరు... పిల్లలు..6వ అద్భుతం! అన్ని అయిపోయాయి. ఇంకా 7 అద్భుతం ఏంటా అని అనుకుంటున్నారా? **7. మనవళ్ళు..మనవరాళు...** వీరికోసం ఇంకా కొన్నిరోజులు బతకాలనే ఆశపుడుతుంది.వీరితో కలిసి ఆడుకోవ డానికి వయసును మరిచి, అద్భుతంగా మళ్ళీ పసిపిల్లలం.. అయిపోతాం.వీరు మన జీవితానికి దొరికిన.. **7వ అద్భుతం!**ఇన్ని అద్భుతాలమధ్య తిరుగుతూ,వీటి విలువలు మరిచి బ్రతుకుతున్న మనం మహా అద్భుతం..! కాసింత ప్రేమ చాలు,ఇంకెన్నో అద్భుతాలు మన సొంతం అవుతాయి.చిన్న పలకరింపు చాలుమనల్ని ఆ అద్భుతంగా చూడడానికి.అందుకే అందరిని చిరునవ్వుతో స్వాగతించి మరో అద్భుతాన్ని సృష్టించేద్దాం

# గంగిరెడ్డి కుటుంబ సభ్యుల అవినీతి పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే నల్లమిల్లి: మాజీ ఎమ్మెల్యే సత్తి పై పలు ఆరోపణలు

**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో, (రాజమహేంద్రవరం):** ఇటీవల అనపర్తి శివారు కొత్తూరులో నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్టపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, సత్తి గంగిరెడ్డి కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తిప్పి కొట్టారు. తమ సొంత డబ్బులు 20 లక్షలతో కొత్తూరు కాలనీలో ఆలయ నిర్మాణం చేసారని చెపుతున్న కొత్తూరు సత్తి గంగిరెడ్డి,కుటుంబ సభ్యులు అనేక భూ కబ్జాలకు పాల్పడ్డారని అంతేకాక కాలనీ ఇంటి పట్టాలు తమ దగ్గర పెట్టుకుని రూ.5 నుండి 10 వరకు వడ్డీ తీసుకుని పేదలను జలగల్లా పీల్చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు.ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల అనపర్తి కొత్తూరు శివాలయం విషయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి సనాతన ధర్మం, హిందూ ధర్మం అంటూ సుదీర్ఘంగా మాట్లాడటం జరిగిందని సనాతన ధర్మం పదం బాగుందని మాట్లాడారా? లేక అర్థం తెలిసి మాట్లాడారా అని ప్రశ్నిస్తున్నా అని ఎమ్మెల్యే అన్నారు.ఇక కాలనీలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని ఆలయం నిర్మించారన్న ఆ వ్యక్తులు కాలనీలో సుమారు నాలుగు కోట్ల వరకు అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు.ముఖ్యంగా ఆ గ్రామంలో మతిస్థిమితం



లేని ఒక వ్యక్తి కుటుంబాన్ని వేధించి ఆయన భార్యను ట్రాప్ చేసి రూ.12 కోట్ల విలువచేసే ఆస్తులను కేవలం 80 లక్షలకు రాయించుకోవడం వాస్తవం కాదా ఇది ఏ మత సిద్ధాంతమైనా ఆమోదిస్తుందా అంటూ ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు.ఈ కొత్తూరు గ్రామంలో ఇంకా ఎన్నో కుటుంబాలను వేధించి అక్రమంగా ఆస్తులు రాయించుకున్న సంఘటనలు కో కొల్లలని అంతేగాక చెప్పలేని, చెప్పకూడని ఎన్నో సంఘటనలకు ఈ కుటుంబం పాల్పడిందని అనేక వివాహేతర సంబంధాలు పెట్టుకుని కొన్ని కుటుంబాలను నాశనం చేయడం జరిగిందని ఇటువంటి వ్యక్తులు సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి తీవ్రంగా విరుచుకుపడ్డారు. కేడిఆర్ కు కొత్తూరు గంగిరెడ్డి కుటుంబం తప్పుడు సమాచారం ఇచ్చిందని ధర్మ రక్షణ సమితి సభ్యులందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్న ఈ ప్రాంతానికి ప్రత్యక్షంగా వచ్చి జరిగిన సంగతులన్నీ విచారించిన తర్వాత స్పందించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు.ఇంకా నియోజకవర్గంలోని పలు ఆలయాలను ప్రస్తావిస్తూ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పై తీవ్ర ఆరోపణలు చేశారు. సతీ సమేతంగా సత్య ప్రమాణం చేసిన బిక్కవోలు లక్ష్మీ గణపతి బాలయంలో మీరు మాట్లాడిన భాష సనాతన ధర్మమా అంటూ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ధర్మ రక్షణ కోసం పోరాడే వారికి తప్పుడు సమాచారం ఇచ్చి ఇక్కడ శివయ్యకు అపచారం జరుగుతుందంటూ ప్రచారం చేయడం అత్యంత హేయమని చర్య అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కూటమి నేతలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు దేశ సంపదకు పునాదులు






భవన నిర్మాణ కార్మిక సంఘం (BOC) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కన్యగారి నర్సింహ్మారెడ్డి ఎన్నిక

**● వీరి భద్రతకు గ్యారంటీ లేదు ప్రాణాలకు విలువ లేదు ● భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రాబోయే కాలంలో ఉద్యమించండి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** భవన నిర్మాణ కార్మికులు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేసి దేశ సంపదకు దోహదపడుతున్న వీరికి పనికి భద్రత లేదు ప్రాణాలకు విలువ లేదు అని నిర్మాణరంగ కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి పోరాడాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారురంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగవ మహాసభ ఆదివారం నాడు జూబ్లీహిల్స్ లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియం హాలులో దాసరి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు బహుళ అంతస్తుల నిర్మాణాలు ప్రాజెక్టులు పై ఓవర్లు కంపెనీల నిర్మాణాలను చేసి దేశ సంపదలో భవన నిర్మాణ కార్మికులు శ్రమ ఉన్నదని వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ భద్రత ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని పెన్షన్ స్కీమును అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారుభవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉజ్జనిరత్నాకర్ రావు మాట్లాడుతూ లేబరు అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు లేక ఎండ వచ్చిన వాన వచ్చిన రెండు మూడు గంటల పాటు నిలుచొని పనుల కోసం పడిగాపులు కాస్తున్న వీరికి ఎలాంటి సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నారని లేబర్ అడ్డాల దగ్గర షెడ్ల నిర్మాణం టాయిలెట్స్ వసతి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రంగారెడ్డి జిల్లాలో అనేక లేబర్ అడ్డాలు ఉన్నాయని వాటన్నిటిమీద కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారుఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బి చంద్రయ్య మాట్లాడుతూ వలస కార్మికుల బ్రతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయని ప్రమాదాలలో చనిపోతే కనీసం ఎక్స్గ్రేషియా కూడా ఇవ్వకుండా బెదిరించి శవాలను వారి సొంత గ్రామాలకు పంపిస్తున్నారని ఆవేదన చెందారు వలస కార్మికుల సమస్యల మీద రాబోయే కాలంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన తెలిపారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో నిర్మాణ కార్మికులకు అవకాశం కల్పించి ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికులను బెదిరించి సరైన వేతనం ఇవ్వకుండా దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ కంపెనీల పైన భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారుభవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు కే రామస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు టి రామకృష్ణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ కె చందు యాదవ్ వడ్ల సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు హరి సింగ్ నాయక్ వీరు మహాసభలో ప్రసంగించారుఈ మహాసభలో పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ సక్రు నాయక్ నర్రగిరి మహాదేవ్ బాబురావు చెంది వెంకట్ తదితరులు పాల్గొన్నారుఅనంతరం నూతన కమిటీ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నదిజిల్లా అధ్యక్షునిగా దాసరి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా కన్యగారి నర్సింహ్మారెడ్డి 41 మందితో నూతన జిల్లా కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 17 ఫిబ్రవరి 2025



# అన్నమయ్య జిల్లాలో దారుణం.. రెచ్చిపోయిన ప్రేమోన్మాది




**అన్నమయ్య జిల్లా :**ప్రేమికుల దినోత్సవం రోజున దారుణం జరిగింది. తన ప్రేమను అంగీకరించలేదని పగబట్టిన దుర్మార్గుడు.. యువతిపై కత్తితో దాడి చేసి యాసిడ్ పోశాడు. ఏపీలో అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకుంటున్న ఈ సంఘటన సంచలనంగా మారింది. బాధితురాలికి ఈ మధ్యనే పెళ్లి కుదిరింది. మరో నెల రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఆమె చావుతో ఆస్పత్రిలో పోరాడటం కలిచివేస్తోంది.అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండ మండలం ప్యారంపల్లికి చెందిన యువతి మదనపల్లెలో డిగ్రీ చదువుకుంది. చదువు పూర్తయ్యాక ఖాళీగా ఉండక, మదనపల్లెలోనే బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతోంది. ఈ నెల 7న ఆమెకు వివాహం నిశ్చయమైంది. ఏప్రిల్ లో పెళ్లి చేసేందుకు ముహూర్తాలు కూడా తీశారు. త్వరలో కొత్త జీవితం ప్రారంభించాల్సిన ఆమెపై ఓ ఉన్మాది పగపట్టాడు. మదనపల్లె అమ్మచెరువు మిట్టకు చెందిన గణేశ్ అనే యువకుడు ప్రేమించమని ఆ యువతి వెంటపడుతూ వేధిస్తున్నాడు. దీనిపై పలుమార్లు ఆమె హెచ్చరించినా, ఉన్మాది గణేశ్ ప్రవర్తనలో మార్పు రాలేదు.ఈ క్రమంలో ఆమెకు వివాహం కుదరడాన్ని సహించలేకపోయాడు. తన ప్రేమను అంగీకరించని ఆమెపై ప్రతీకారాం తీర్చుకోవాలని భావించి శుక్రవారం ఉదయం బాధితురాలి తల్లిదండ్రులు ఇంటి వద్ద లేని సమయంలో వచ్చాడు. బాధితురాలి తలపై కత్తితో దాడిచేశాడు. ఆ తర్వాత తన వెంట తెచ్చిన యాసిడ్ ను ఆమె ముఖంపై వేశాడు. ఈ దాడిలో యువతి తీవ్రంగా గాయపడింది. మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతి ఆరోగ్యం పట్ల బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ కస్టడీకి తిరుమల లడ్డూ కేసు నిందితులు



**తిరుమల:**తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి సరఫరా చేశారనే అభియోగాలు ఎదుర్కొం టున్న నిందితులు నలుగురిని పోలీసు కస్టడీలోకి తీసుకున్నారు. ప్రస్తుతం రిమాం డ్ ఖైదీలుగా ఉన్న నిందితులను కోర్టు ఆదేశాల మేరకు సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. వీరిని ఐదు రోజులు పాటు విచారించనున్నారు.తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలపై కేసు నమోదు చేసిన సిట్ నలుగురిని అరెస్టు చేసిన విషయ తెలిసిందే. ఏఆర్ డెయిరీ ఎండీ రాజు రాజశేఖరన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పొమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ చావ్డాలను విచారించాలని సిట్ అధికారులు తిరుపతి రెండో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, నిందితులను ఐదు రోజుల కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. కోర్టు ఆదేశాలతో శుక్రవారం నిందితులను జైలు నుంచి తీసుకువచ్చిన పోలీసులు ముందుగా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించారు.మరోవైపు సిట్ అధికారులు రెండు టమ్స్ ను ఏర్పాటు చేసి చెన్నై, ఉత్తరాఖండ్ లోని నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరి పాత్ర ఉందన్న కోణంలో ఆరా తీస్తున్న సిట్ త్వరలో మరికొందరి అరెస్టు చూపే అవకాశం ఉందంటున్నారు. ప్రస్తుతానికి ఈ కేసులో నలుగురిని అరెస్టు చేసినా, మరో 10 మంది సిట్ అదుపులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. కాగా, నిందితులను విచారించేందుకు సీబీఐ డెరెక్టర్ కూడా తిరుపతి రానున్నట్లు సమాచారం. సుప్రీం కోర్టు ఆదేశాలతో సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. దీంతో నిందితుల కస్టడీ సమయంలో విచారించేందుకు ఓ రోజు ఆయన వస్తారంటున్నారు. ఆ సమయంలోనే ఏ1 అరెస్టు కూడా జరిగే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

# యూఎస్ వీసా రెన్యువల్ చేయాలనుకునేవారికి బ్యాడ్ న్యూస్!



**అమెరికా:**డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా వీసా విష యాలకు సంబంధించిన వార్తలు తీవ్ర ఆందోళనలు కలిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పార్ట్ టైం జాబ్స్ పేరూ చెప్పి విద్యార్థులను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టేసిన ట్రంప్ సర్కార్.. తాజాగా వీసా రెన్యువల్ విషయంలో ప్రపంచానికి మరో చేదువార్త వెల్లడించిందని తెలుస్తోంది.అవును... అమెరికా వీసా రెన్యువల్ కోసం తీసుకొచ్చిన "డ్రాప్ బాక్స్" నిబంధనలను కఠినతరం చేసినట్లు తెలుస్తోంది. ఈ విధానం ప్రకారం గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా పునరుద్ధరించుకునే ఛాన్స్ ఉంటుంది. వాస్తవానికి అంతకుముందు ఈ గడువు 48 నెలలుగా ఉండేది. తాజా నిబంధనలు తక్షణమే అమల్లోకి అని అంటున్నారు.తాజాగా పలు ఆంగ్ల మీడియాల్లో వెలువడుతోన్న కథనాల ప్రకారం.. తాజా డ్రాప్ బాక్స్ నిబంధనలతో హెచ్-1బీ సహా బీ1/బీ2 వంటి నాన్ ఇమిగ్రెంట్ వీసాదరుల దరఖాస్తులపై తీవ్ర ప్రభావం పడనుందని అంటున్నారు. ఇందులో భాగంగా... వీసా రెన్యువల్ కోసం వీరు సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని తెలుస్తోంది.వాస్తవానికి కరోనా మహమ్మారి కాలానికి ముందు ఇంటర్వ్యూ లేకుండా అమెరికా వీసా రెన్యువల్ కోసం 12 నెలల నిబంధనే అమల్లో ఉండేది. ఈ సమయంలో.. వీసా మంజూరు, రెన్యువల్ కు పడుతున్న సమయాన్ని దృష్టిలో పెట్టుకొని 2022లో డ్రాప్ బాక్స్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. అప్పటి నుంచి ఈ 48 నెలల గడువు తెరపైకి వచ్చింది.అంటే.. గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండానే వీసా రెన్యువల్ కు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. అయితే.. ఇప్పుడు ట్రంప్ 2.0లో భాగంగా... మళ్లీ పాత పద్దతి తెరపైకి తెచ్చారు. దీని ప్రకారం... వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం మళ్లీ పర్సనల్ గా ఇంటర్వ్యూకు హాజరవ్వాల్సి ఉంటుంది!

# తులసిబాబుకు షాక్.. వదలని రఘురామరాజు



**గుంటూరు :**డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న నిందితుడు కామేపల్లి తులసిబాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. బెయిల్ కోసం ఆయన హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. మరోవైపు తులసి బాబుకు అర్హత లేకపోయినా సీఐడీ న్యాయవాదిగా భారీ ఫీజు వసూలు చేశారని ఆరోపిస్తూ రఘురామ ఏసీబీకి లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు.తులసిబాబు బెయిల్ పిటిషన్ పై గతంలోనే వాదనలు పూర్తయ్యాయి. తీర్పును రిజర్వు చేసిన న్యాయస్థానం శుక్రవారం తన నిర్ణయాన్ని వెల్లడించింది. తులసిబాబు ప్రస్తుతం గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. మరోవైపు ఏపీ సీఐడీలో న్యాయసలహాదారుగా ఆయన పనిచేసి, లక్షల రూపాయలను తీసుకున్నాడని ఇటీవల వెలుగుచూసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రశ్నించేందుకు తులసిబాబును ఒకరోజు కస్టడీకి తీసుకున్న పోలీసులు.. ఒంగోలు తరలించి విచారించారు. సీఐడీ నుంచి రూ.48 లక్షలు తీసుకోవడంపై తులసిబాబును ఎస్పీ దామోదర్ ప్రశ్నించారని చెబుతున్నారు. సీఐడీ కేసులు ఏమైనా వాదించావా? ఏ కేసు వాదించావు అని ప్రశ్నించినట్లు సమాచారం. అర్హత లేకున్నా సీఐడీ లీగల్ అసిస్టెంట్ గా ఎలా చేరావు? ఎవరు సహకరించారనేది విచారణలో తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదేవిధంగా సీఐడీ అప్పటి డీజీ సునీల్ తీసినట్లు సమాచారం.

# బీజేపీకి అలక 'రాజా' బై.. బై..?



**గోల్కొండ జిల్లా :**అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేస్తాం అన్నంత ఊపు తెచ్చుకున్న తెలంగాణ బీజేపీకి త్వరలో పెద్ద కుదుపు ఎదురవనుందా..? మొన్న మిస్సయింది.. వచ్చేసారి మాత్రం మాదే సీఎం పీఠం అంటున్న కాషాయ పార్టీకి అసలు సిసలు కమలం నేత గుడ్ బై కొట్టబోతున్నారా? హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయినప్పటికీ పార్టీలో గుర్తింపు దక్కడం లేదనే ఆవేదనలో ఉన్న నాయకుడు కమలం గూటిని వీడనున్నారా? వరుసగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే ఔననే అనిపి స్తోంది. గ్రేటర్ హైదరాబాద్ లో 2014 నుంచి బీజేపీ గెలుస్తున్న సీటు గోషామహల్. పాత బస్తీతో కొంత కలిసి ఉండే ఈ స్థానంలో రాజాసింగ్ బలమైన నేతగా ఎదిగారు. వరుసగా మూడుసార్లు గెలిచారు. స్థానిక ప్రత్యర్థి మజ్లిస్ పార్టీని ఎదుర్కొనే క్రమంలో తీవ్ర వ్యాఖ్యలతో తరచూ వార్తల్లో నిలిచారు. అయితే, 2023 ఎన్నికల్లో గెలిచన తర్వాత తనకు బీజేపీ శాసన సభా పక్ష నేత పదవి వస్తుందని ఆయన ఆశించారు. ఆ తర్వాత పార్టీ పదవిపైనా ఆశ పెట్టుకున్నారని చెబుతున్నారు. కానీ, రాజాసింగ్ కు ఉన్న ప్రతికూలతల రీత్యా పార్టీ ఆయన ఆశలను నెరవేర్చలేదు.కీలక సమావేశాలకూ దూరంబీజేపీపై అలకబూనిన రాజాసింగ్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అసెంబ్లీకి కూడా హాజరు కావడంలేదు. మరోవైపు ఆయన కొన్నాళ్లు అసలు కనిపించనే లేదు. తాజాగా రాజాసింగ్ తెరపైకి వచ్చారు. 2014 నుంచి వేధింపులు భరిస్తున్నానని, ఇక తనవల్ల కాదని అన్నారు. "పార్టీకి నువ్వు అవసరం లేదు వెళ్లిపో అని చెబితే ఇప్పటికిప్పుడు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా" అని వ్యాఖ్యలు చేశారు. గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని ఎస్సీ లేదా బీసీలకు ఇవ్వాలని తాను కొన్ని పేర్లు ఇవ్వగా.. వారిని కాదని ఎంఐఎంతో తిరిగే వారికి ఇచ్చారని ఆరోపించారు. పార్టీలోని కీలక నేతకు ఫోన్ చేసి ఇదే అడిగితే ఆ ఎన్నిక విషయం తనకు తెలియదని సమాధానమి చ్చారని...దీంతో తనపై దాగి ఉన్న కుట్ర కోణం బయటప డిం దని పేరొకనానరు.బీఆర్ఎస్, కాంగ్రెస్ తో యుద్ధం చేసిన వాడ నని, సొంత పార్టీలోనూ యుద్ధం కొనసాగించాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం అని అన్నారు. జిల్లా అధ్యక్షుడి ఎన్నిక పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇస్తారని, కానీ, తన సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చిందో సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్య క్షుడిని మార్చాలిని రాజింగ్ డిమాండ్ చేశారు. ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నానని, పార్టీలో కొందరు అను సరిస్తున్నట్లు బ్రోకరిజం నేర్చుకోలేదని తీవ్రంగా మండిపడ్డారు. వారి వల్లనే ఈ రోజు పార్టీ వెనుకబడింది. వ్యక్తులు పార్టీలో ఉ ంటే ఎప్పటికీ వ్యాఖ్యానించారు.

# కిడ్నాప్ గ్యాంగులతో లాలూకు సంబంధం ఆయన బావమరిది ఆరోపణలు!



**బీహార్ :**బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ పై ఆయన బావమరిది, మాజీ ఎంపీ సుభాష్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్న వేళ ఆయన ఆరోపణలు తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. మరోపక్క.. ఇంకో బావమరిది మాత్రం లాలూను వెనకేసుకొస్తున్నారు.అవును... రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ కు.. డబ్బుల కోసం కిడ్నాప్ గ్యాంగ్ లతో సంబంధాలు ఉండేవని ఆరోపించారు ఆయన బావమరిది సుభాష్ యాదవ్. అలాంటి వ్యక్తులు తనపై కిడ్నాప్ ఆరోపణలూ చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.నాడు అధికారం మత్తులో వారు అలా ప్రవర్తించారని సుభాష్ యాదవ్ పేర్కొన్నారు. అనంతరం.. ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే భారీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. తాను తప్పు చేసి ఉంటే.. తాను కూడా ఆయనలా జైలుకు వెళ్లడానికి సిద్ధమని సుభాష్ యాదవ్ పేర్కొన్నారు.ఆయన ఆరోపణలు అలా ఉంటే.. లాలూ మరో బావమరిది, రబ్రీదేవి మరో సోదరుడు సాధు యాదవ్ మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపడేశారు. తన సోదరుడు సుభాష్ యాదవ్.. తమ బావ లాలూపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అధికార పార్టీ నుంచి అందిన ముడుపుల మేరకే ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.ఇదే సమయంలో.. సుభాష్ యాదవ్ కు కిడ్నాపర్లతో సంబంధాలు ఉన్నాయని తాను నమ్ముతున్నానని అన్నారు. ఇక.. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం బీహార్ ఎన్నికలపై ఎటువంటి ప్రభావం చూపించదని.. ఈ ఏడాది చివర్లో జరిగే ఎన్నికల్లో లాలూ ప్రసాద్ తిరిగి అధికారం చేపడతారనే విశ్వాసం తనకుందని పేర్కొన్నారు.దీంతో... ఇరువురు బావమరుదుల నడుమ లాలూ రాజకీయం ఈ ఏడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలను అందిస్తుందనేది వేచి చూడాలి.

# వంశీని వదిలిపెట్టం.. పక్కాగా కేసు : కమిషనర్ రాజశేఖర్ బాబు



**విజయవాడ :**వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీస్ కస్టడీకి తీసుకుంటామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. వంశీని కస్టడీకి అప్పగించాలని కోరుతూ కోర్టులో పిటిషన్ వేయనున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఈ కేసులో మిగిలిన నిందితులను త్వరలో అరెస్టు చేస్తామన్నారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కఠిన చర్యలకు ప్రభుత్వం పక్కా వ్యూహం రచిస్తోందని టాక్ వినిపిస్తోంది. కిడ్నాప్ కేసులో వంశీని అరెస్టు చేసిన పోలీసులు విచారణ పేరుతో ఆయనను కస్టడీకి తీసుకునే అవకాశం ఉంది. వంశీపై దాదాపు 16 కేసులు పెండింగులో ఉన్నాయి. ఈ కేసుల్లో కూడా ఆయనపై చర్యలు తీసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా జిల్లా జైలులో ఉన్న వంశీని కస్టడీకి ఇప్పించాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నారని చెబుతున్నారు. వంశీ అరెస్టుకు కారణమైన కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రస్తుతానికి వంశీతోపాటు మరో ఇద్దరు అరెస్టు అయిన విషయం తెలిసిందే. నేరం ఎలా జరిగింది? టీడీపీ ఆఫీసుపై దాడి కేసు ఉపసంహరించుకునేలా బాధితుడిపై ఎవరెవరు ఒత్తిడి తెచ్చారు? వారికి ఎవరు సహకరించారు? వంటి అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించడంతోపాటు మిగిలిన నిందితులకు ఎవరు షెల్టర్ ఇచ్చే అవకాశం ఉందన్న కోణంలోనూ దర్యాప్తు జరుపుతున్నారు.కిడ్నాప్ కేసు నుంచి వంశీ తప్పించుకోలేరని సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేయడంతో ఆయనకు బెయిల్ ఇప్పట్లో లభిస్తుందా? అనేది కూడా చర్చనీయాంశమవుతోంది. మరోవైపు వంశీని బయటకు తెచ్చేందుకు ఆయన భార్య పంకజశ్రీ న్యాయవాదులను సంప్రదిస్తున్నారు. వైసీపీ నేతలు కూడా న్యాయ సహాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీంతో ఈ కేసులో వంశీ భవితవ్యంపై సస్పెన్స్ కొనసాగుతోంది.

# గుంటూరులో జీబీఎస్ టెన్షన్.. ఆస్పత్రిలో ఏడుగురు రోగులు?



**గుంటూరు:**ఈ వ్యాధితో శ్రీకాకుళం జిల్లాలో ఓ బాలుడు మరణించగా, తాజాగా గుంటూరులోనూ కొత్త కేసులు నమోదయ్యాయి.ఏపీలో జీబీఎస్ (గులియన్ బారే సింద్రోమ్) కేసులు టెన్షన్ పెడుతున్నాయి. ఈ వ్యాధితో శ్రీకాకుళం జిల్లాలో ఓ బాలుడు మరణించగా, తాజాగా గుంటూరులోనూ కొత్త కేసులు నమోదయ్యాయి. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మొత్తం ఏడుగురు రోగులు జీబీఎస్ లక్షణాలతో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ఆందోళకరంగా ఉన్నట్లు సమాచారం. దీంతో ఏపీలో టెన్షన్ ఎక్కువవుతోంది. ఒకవైపు బర్డ్ ఫ్లూ వైరస్ తీవ్రమవుతుండగా, మరోవైపు జీబీఎస్ కేసులు వెలుగు చూడటంతో ప్రజలు ఆందోళన చెబుతున్నారు.

కరోనా మహమ్మారి పీడకలలా వెండాతుండగా, కొత్త వైరస్ జీబీఎస్ కేసులు టెన్షన్ పుట్టిస్తున్నాయి. ఇటీవలే మహారాష్ట్రలోని పుణేలో 172 మందికి జీబీఎస్ సోకినట్లు నిర్ధారణ అయింది. అయితే ఏపీలో ఆ వ్యాధి లక్షణాలు లేవని ప్రజలు ఊపిరిపీల్చుకునేంత లోగానే పంజా విసురుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెద్ద సంఖ్యలో జీబీఎస్ లక్షణాలు బయటపడుతున్నాయి. ప్రస్తుతం ఏడుగురు బాధితులు గుంటూరు జీజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి సీరియస్ గా ఉందని చెబుతున్నారు. ఒకరిని వెంటిలేటర్ పై, మరొకరని ఐసీయూలో ఉంచి చికిత్స చేస్తున్నామని వైద్యులు తెలిపారు. మిగిలిన ఐదుగురు సాధారణ వార్డులో వైద్యం పొందుతున్నారు.దేశవ్యాప్తంగా జీబీఎస్ కేసులు కలకలం పుట్టిస్తున్నాయి. ఇప్పటివరకు ఈ వ్యాధి లక్షణాలతో దేశంలో ఏడుగురు మరణించారు. ఇందులో మన రాష్ట్రంలోనే ఒక మరణం సంభవించింది. శ్రీకాకుళం జిల్లాలో పదేళ్ల చిన్నారి జీబీఎస్ లక్షణాలతో ప్రాణాలు కోల్పోవడం ఆందోళకరంగా మారింది. మరోవైపు తెలంగాణలోనూ ఈ వ్యాధి లక్షణాలు బయటపడుతున్నాయి.

# హైడ్రా దూకుడు...
# రిసార్ట్, కన్వెన్షన్ హాల్ నేలమట్టం!



**హైదరాబాద్ :** చెరువును ఆక్రమించి కట్టారంటూ ప్రకృతి రిసార్ట్, కన్వెన్షన్ హాల్ ను హైడ్రా నేలమట్టం చేసింది. గత కొన్ని రోజులుగా కాస్త సైలెంట్ గా ఉన్నట్లు కనిపించిన హైడ్రా.. తాజాగా మరోసారి పెద్ద ఎత్తున విరుచుకుపడింది! ఇందులో భాగంగా... చెరువును ఆక్రమించి కట్టిన ప్రకృతి రిసార్ట్స్, కన్వెన్షన్ హాలును హైడ్రా నేలమట్టం చేసింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజల్ విలేజ్ లోని కోమటి కుంటలో ఈ కూల్చివేతలు చేపట్టింది. అవును... చెరువును ఆక్రమించి కట్టారంటూ ప్రకృతి రిసార్ట్, కన్వెన్షన్ హాల్ ను హైడ్రా నేలమట్టం చేసింది. ప్రధాన రహదారి పక్కనున్న చెరువూ ఎఫ్.టీ.ఎల్. పరిధిలోని భారీ భవనాలు, విడిది కేంద్రా లు, ఫంక్షన్ హాల్, ఇతర నిర్మాణాలను హైడ్రా పూర్తిగా తొలగిం చింది. ఈ సందర్భంగా స్పందించిన హైడ్రా కమిషనర్ కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... ఈ ప్రకృతి రిసార్ట్స్ నిర్మాణాలన్నీ చెరువులో ఉన్నట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సర్వేలో స్పష్టమైందని రంగ నాథ్ వెల్లడించారు. ఇదే సమయంలో భవనాలకూ అనుమతులు లేవని తెలిపారు. వాస్తవానికి.. సర్వే అనంతరం యజమానులకు నోటీసులు ఇవ్వగా.. వారు హైకోర్టును ఆశ్రయించారని రంగనాథ్ తెలిపారు. ఈ సమయంలో అటు యజమానులు, ఇటు హైడ్రా వాదనలు విన్న న్యాయస్థానం.. అక్రమ కట్టడాలను కూల్చివేయాలని తీర్పు చెప్పింది. అయితే.. వీటిని తామే తొలగించుకుంటామని యజమానులు నెల సమయం అడిగారు. అయితే.. నెల దాటినా అవి అలానే ఉండటంతో తామే కూల్చేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరి ంచారు. మరోపక్క అనుమతులు లేని ప్రకటనల హోరి ్డంగులపైనా హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. దీంతో.. పలు ఏజెన్సీల ప్రతినిధులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిశారు. ఈ సమయంలో.. తమకు ఓ 10 రోజుల సమయం ఇస్తే స్వయంగా తొలగించుకుంటామని కోరారు. అయితే అం దుకు రంగనాథ్ అంగీకరించలేదు. ఈ సందర్భంగా ఇప్పటికే మీకు చాలా సమయం ఇచ్చామని.. అయినప్పటికీ మీరు చర లు తీసుకోకపోవడంతోనే కూల్చుతున్నామని వివరించారు. ఈ నేపథ్యంలోనే.. కొత్వాల్ గూడ, నార్సింగ్, శంషాబాద్, గొల్లపల్లి రోడ్డు, తొండుపల్లి, తెల్లాపూర్ మొదలైన ప్రాంతల్లో గత వారం రోజుల్లో సుమారు 53 ప్రకటనల రంగనాథ్ తెలిపారు.

# తన 'ఓటమి' 6 నెలల ముందే తెలుసట..
# మరీ పార్టీ ఓడుతుందనీ తెలుసా?



**వరంగల్ :** తెలంగాణలో 15 నెలల కిందట జరిగిన ఎన్నికల్లో అధికార మార్పిడి.. పదేళ్ల బీఆర్ఎస్ పాలన పోయి.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడం.. ఇవన్నీ అందరికీ తెలిసిన చరిత్ర. వాస్తవానికి బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందని ఎక్కువ శాతం మంది భావించారు. ఏ కొందరో రాజకీయం బాగా తెలిసినవారే అప్పటి ప్రభుత్వ వ్యతిరేకతను గుర్తించారు. ఇప్పుడు మాత్రం ఓ నాయకుడు ఓటమి ఆరు నెలలు ముందుగానే తెలిసిందని అంటున్నారు. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిచారు. నియోజకర్గం మారినా విజయం మాత్రం చేజారలేదు. తొలిసారి ఎన్నికల్లో తప్ప దాదాపు మూడు దశాబ్దాలు ఓటమి అన్నదే ఎరుగరు. అలాంటాయన 2023 నవంబరులో జరిగిన ఎన్నికల్లో తన రాజకీయ అనుభవం అంత వయసు కూడా లేని మహిళా అభ్యర్థి చేతిలో పరాజయం పాలయ్యారు. ఆయనే వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వరంగల్ లో ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో ఓడిపోతానని తనకు ఆరు నెలల ముందే తెలిసిందన్నారు. కానీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రోత్సాహంతో పోటీచేశానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఎన్నికలొస్తే భారాసకు 100 సీట్లు ఖాయమన్నారు. కేసీఆర్ దార్శనికతతో పాలిస్తే.. 15 నెలల్లోనే కాంగ్రెస్ అన్ని రంగాల్లో దివాలా తీయించిందని విమర్శించారు. ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలను వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదన్నారు. సీఎం రేవంత్ కు వ్యతిరేకంగా 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమయ్యారని, ఆయనకు 6 నెలలుగా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పనితీరుపై వాకబు చేయడానికి వరంగల్ రావడానికి రాహుల్ యత్నించారని, అయితే, తన నిజస్వరూపం బయటపడుతుందని ముఖ్యమంత్రి ఢిల్లీ పెద్దలతో మాట్లాడి రాహుల్ పర్యటనను రద్దు చేయించారన్నారు. కాగా ఎర్రబెల్లికి తన ఓటమి ఆరు నెలల ముందే తెలిస్తే.. పార్టీ ఓటమి కూడా తెలిసి ఉండాలి కదా? అనే ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వస్తున్నాయి.

మరి ఆయన పార్టీకి ఈ విషయం చెప్పారా? అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎర్రబెల్లి తమకు క్షేత్రస్థాయిలో ఎదురుగాలి వీస్తోందనే విషయాన్ని అయినా చేరవేశారా? అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

# వంశీపై 16 క్రిమినల్ కేసులు.. రిమాండ్
# రిపోర్ట్ లో షాకింగ్ విషయాలు!

**విజయవాడ :** న్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకిని హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు గురువారం రాత్రి విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ఈ సమయంలో.. ప్రభుత్వం తరుపున వీరగంధం రాజేంద్ర ప్రసాద్, వంశీ తరుపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అర్ధరాత్రి 2:30 గంటల వరకూ ఇరుపక్షాలు వాదనలు వినిపించాయి. ఈ క్రమంలో సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి రామ్మోహన్.. ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవిస్తూ వల్లభనేని వంశీతో పాటు అతడి అనుచరులు లక్ష్మీపతి, శివరామ కృష్ణ ప్రసాద్ లకు 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు వారిని విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. ఈ సమయంలో వంశీ రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలు వెల్లడించారు. అవును... వల్లభనేని వంశీ రిమాండ్ రిపోర్ట్ లో పలు కీలక విషయాలు వెల్లడించారు పోలీసులు. ఇందులో భాగంగా... గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై దాడి కేసులో సత్యవర్ధన్ ను బెదిరించడంలో వంశీ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ సమయంలో మరణ భయంతోనే వంశీ అనుచరులు చెప్పినట్లు సత్యవర్ధన్ చేశాడని గుర్తించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో... వంశీకి నేర చరిత్ర ఉందని.. అతనిపై ఇప్పటివరకూ 16 క్రిమినల్ కేసులు ఉన్నాయని.. సత్యవర్ధన్ ఫిర్యాదును వెనక్కి తీసుకోవడంలో ఏ7, ఏ8 కీలకంగా వ్యవహరించారని రిమాండ్ రిపోర్ట్ లో వెల్లడించారు! కాగా... గురువారం ఉదయం వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి దాడి చేశారన్న అభియోగంపై అతడిని



అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది! ఈ సమయంలో వంశీతో పాటు అతడి అనుచరులైన శివరామకృష్ణ, లక్ష్మీపతి లపైన పోలీసులు కేసు నమోదు చేశారు

# విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్




**హైదరాబాద్ :** రాష్ట్రంలోని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం ఆయా నియోజకవర్గాల్లో అనువైన స్థలాలను పరిశీలించాలని విద్యా శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. స్థలాల సేకరణతో పాటు ఇతర వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆదేశించారు .వంద నియోజకవర్గాల్లో నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసే లా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయి ంపు పూర్తయితే.. ఇతర అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచనలు చేశారు. స్కూళ్లకు కేటాయించిన స్థలాలు అనువైనవా లేదా అని సర్వే చేయించాలని సూచించారు. ఒకవేళ కేటాయించిన స్థలాలు అనువుగా లేకపోతే మరో చోట కేటాయిం చాలని అన్నారు. ఆయా జిల్లాలలకో చెందిన కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన స్థలాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

అందుకు సంబంధించిన

పూర్తి నివేదికను వారం రోజుల్లోగా విద్యాశాఖ అధికారులకు అందజేయాలని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# బాయ్ ఫ్రెండ్ నెంబర్
## బ్లాక్ చేశాడని పీఎస్ లో ఫిర్యాదు



**అనంతపురం జిల్లా:** ఈ రోజు ప్రేమికుల దినోత్సవం కావ డంతో.. జంటలన్నీ సంబరాలు చేసు కుంటుండగా, సింగిల్స్ అంతా జంటలయ్యే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారని అంటున్నారు. ఆ సంగతి అలా ఉంటే... తాజాగా బాయ్ ఫ్రెండ్ తన నెంబర్ బ్లాక్ చేశాడని.. కాస్త సాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసింది ఓ యువతి. ఈ విషయం ఇంట్రస్టింగ్ గా మారింది. అవును... సాధారణంగా సిటీలో షీ టీమ్స్ కి, ఊర్లలో పోలీస్ స్టేషన్ కి అమ్మాయిలు ఎవరైనా అబ్బాయిల విషయంలో కాల్ చేస్తే అందుకు ప్రధానంగా ఈవ్ టీజింగ్ కానీ, నమ్మించి మోసం చేశాడని కానీ కారణాలుగా ఉంటాయని చెబుతారు. అయితే.. రొటీన్ కి భిన్నంగా తాజాగా బాయ్ ఫ్రెండ్ తన నెంబర్ ను బ్లాక్ చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది ఓ యువతి. వివరాల్లోకి వెళ్తే... సార్.. నా బాయ్ ఫ్రెండ్ నా ఫోన్ నెంబర్ ను బ్లాక్ లో పెట్టాడు.. మీరు కాస్త అతడికి ఫోన్ చేసి, మాట్లాడండి సర్.. ఎలాగైనా నా నెంబర్ అన్ బ్లాక్ చేయించండి సర్.. అని అనంతపురం జిల్లా గుత్తిలో ఓ యువతి 100కు డయల్ చేసింది. దీంతో... గుత్తి పీఎస్ పోలీసులు ఆమెను సంప్రదిం చారు. ందులో భాగంగా... గుత్తి పోలీస్ స్టేషన్ నుంచి బ్లూ కోల్ట్ కానిస్టేభూల్ సుధాకర్ ఆ యు వతిని సంప్రదించారు. అయితే.. ఆ యువతి మాత్రం, పోలీసులు తన ఇంటివద్దకు రావొద్దని చెప్పింది. తన బాయ్ ఫ్రెండ్ తో మాట్లాడి నా నంబర్ అన్ బ్లాక్ చేయిస్తే చాలని రిక్వస్ట్ చేసింది. దీంతో... అతడి నెంబర్ తీసుకున్న కానిస్టేబుల్.. డైల్ చేసి చూసినా కాల్ రిసీవ్ చేయలేదని అం టున్నారు. దీంతో.. ఆ విషయం సదరు యువతికి చెప్పిన పోలీస్... దీనిపై నేరుగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం మంచిదని సూచించినట్లు చెబుతున్నారు. దీంతో... ఈ విషయం ఆస క్తిగా మారింది. డయల్ 100 ను ఇలా కూడా వాడుతున్నారా అనే కామెంట్లు వినిపిస్తున్నాయి

# భారత్ కు మరో 2 విమానాల్లో
# పంపనున్న ట్రంప్ సర్కార్

**అమెరికా:** ట్రంప్ రూటు సపరేటు అన్న విషయం తెలిసిందే. ఏ లెక్కకు ఆ లెక్కే అన్నట్లుగా ఆయన తీరు కనిపిస్తోంది. ఓవైపు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో ఉన్న వేళలోనే.. ఆ దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన భారతీయులను వెనక్కి పంపే కార్యక్రమానికి సంబంధించిన అప్డేట్ వెలువడటం ఆసక్తికరంగా మారింది. సాధారణంగా ఇలాంటి నిర్ణయాల్ని సదరు దేశ ప్రధాని పర్యటిస్తున్నప్పుడు తాత్కాలికంగా ఆపేసి.. ఆ తర్వాత పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవటం కనిపిస్తుంది. ట్రంప్ సర్కారు తీరు మాత్రం అందుకు భిన్నంగా మారింది. త్వరలో మరో రెండు విమానాల్లో అక్రమ వలసల్ని భారత్ కు పంపేయనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న వచ్చే విమానంలో 170 –180 మంది.. ఆ తర్వాత మరికొంత మందిని పంపను న్నట్లుగా చెబుతున్నారు. తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వలసల్ని వెనక్కి పంపే కార్యక్రమాన్ని ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ముమ్మరం చేయటం తెలిసిందే. ఇప్పటికే 104 మంది భారతీయులను ఫిబ్రవరి 5న భారత్ కు తీసుకొచ్చారు. ఈ వ్యవహారంపై భారత విదేశాంగశాఖ స్పందించింది. ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. అమెరికా వద్ద మరో 487 మంది భారతీయుల జాబితదా ఉందని.. వీరంతా వెనక్కి వస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయటం గమనార్హం.



అమెరికా తీరుపై భారత్ ఎక్కడా అభ్యంతరం వ్యక్తం చేయటం లేదన్నది తెలిసిందే. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయుల్ని వెనక్కి పంపినట్లుగా పేరకొన్నారు. ఇలా వెనక్కి పంపిన వారికి సంబంధించిన గణాంకాల్ని తాజాగా వెల్లడయ్యాయి. 2009లో భారత్ కు తిరిగి పంపిన భారతీయులు 734 ఉంటే.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని పంపిన వైనాన్ని వెల్లడించింది. ఇదిలా ఉంటే.. అక్రమ వలసదారుల్ని తీసుకొచ్చే విమానాల్ని అమ్రత్ సర్ లో దించటాన్ని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం తప్పు పడుతోంది. పంజాబ్ ఇమేజ్ ను డ్యామేజ్ చేయాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని ఆ రాష్ట్ర ప్రభుత్వం మండిపడుతోంది. బీజేపీ పాలనలో ఉన్న హర్యానా.. గుజరాత్ రాష్ట్రాల్లో వలసల్ని తీసుకొచ్చే విమానాల్ని ఎందుకు ల్యాండింగ్ చేయటం లేదు? అని ప్రశ్నిస్తున్నారు. మరి.. దీనికి మోడీ సర్కారు ఏమని బదులిస్తుందో?

# పీక్స్ కు రాజాసింగ్ ఫస్ట్రేషన్..
## వెళ్లిపో అంటే వెళ్లిపోతాడట

**గోల్కొండ జిల్లా :** సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ గా నిలిచే బీజేపీ ఎమ్మెల్యే (గోషామహల్) రాజాసింగ్ తాజాగా తన ఫస్ట్రేషన్ బాంబ్ ను పేల్చారు. తాను పార్టీలో ఎదుర్కొంటున్న వేధింపుల్ని భరిస్తున్నట్లుగా వ్యాఖ్యానించారు. తానిక భరించలేకపోతున్నట్లుగా పేర్కొన్న అతడు.. పార్టీకి అవసరం లేదు వెళ్లిపో అంటే తాను పార్టీ నుంచి వెళ్లిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా ఒక మీడియా సంస్థతో ప్రత్యేకంగా మాట్లాడిన సందర్భంలో వ్యాఖ్యాని ంచారు. 2014లో తాను బీజేపీలో చేరినప్పటి నుంచి వేధింపుల్ని భరిస్తున్నట్లుగా పేర్కొన్న రాజాసింగ్.. 'ఇక భరించలేకున్నా. పార్టీకి అవ సరం లేదు వెళ్లిపో అని చెబితే ఇప్పటికిప్పుడు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా' అంటై మరో సంచలనానికి తెర తీశారు. గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని ఎస్సీ లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు ఇవ్వాలని తాను సూచన చేయగా.. అందుకు భిన్నంగా మజ్లిస్ నాయకులతో తిరిగే వారికి ఇవ్వటమేంటి? అని ప్రశ్నించారు. పార్టీలో కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే.. ఈ ఎన్నిక విషయం తనకు తెలీదని చెప్పారని.. ఆ ఆన్సర్ తో తనపై దాగిన కుట్ర కోణం బయటకు వచ్చిందన్నారు. తాను ఇప్పటివరకు బీఆర్ఎస్..కాంగ్రెస్.. మజ్లిస్ నేతలతో యుద్ధం చేసుకుంటూ వచ్చానని.. సొంత పార్టీలోనూ యుద్ధాన్ని కొనసాగించాల్సిన పరిస్థితిని ఎదురవుతుందన్న ఆవేదనను వ్యక్తం చేయటం గమనార్హం.



# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. తెలుగు రాష్ట్రాల్లో భారీగా
# తగ్గిన చికెన్ అమ్మకాలు!




**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వైరస్ భయాందోళనను కలిగిస్తోంది. కొన్ని వారాలుగా చాలా ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో కోళ్లకు వైరస్ సోకి పెద్ద ఎత్తున మృత్యువాత పడుతుండడంతో చికెన్ తినేందుకు ప్రజలు భయపడుతున్నారు. కోళ్ళ ఫారాల్లో లక్షల సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయి. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ ధరలు భారీగా తగ్గినా.. భయంతో చాలా వరకు చికెన్ తినేందుకు ఇష్టపడడం లేదు. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ కావడంతో హైదరాబాద్ చికెన్ అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి. బర్డ్ ఫ్లూ భయంతో ప్రజలు మటన్, చేపల వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మటన, చేపలకు భారీగా గిరాకీ పెరిగిపోయింది. తెలంగాణ ప్రభుత్వం అలర్ట్.. పెద్ద ఎత్తున కోళ్లు మృత్యువాత పడుతుండడంతో తెలంగాణ సర్కారు అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. నాణ్యతగా లేని చికెన్ విక్రయిస్తున్న వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ విభాగం కొరడాను ఝులిపిస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు చేపడుతున్నారు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పటాన్ చెరులోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఫుడ్ సేఫ్టీ నిర్వహించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 17 ఫిబ్రవరి 2025



# మురికివాడలు లేని సుందర నగరమే నా ధ్యేయం...

- ప్రజల వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తా...
- ప్రజలకు సుభిక్ష,సూపరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది
- 4వ డివిజన్ క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని




**హనుమకొండ, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** రెండో అతిపెద్ద రాజధానిగా ఉన్న హనుమకొండ, వరంగల్, ఖాజిపేట నగరాన్ని మురికి వాడలు లేకుండా చేయడమే ప్రధాన ధ్యేయం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ, జ్యోతి బసు కాలనీ, యాదవ నగర్ కాలనీలలో విసత్రృ పర్యటన చేశారు. ఆయా కాలనీలలో పర్యటిస్తూ ప్రజలని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలకు శాశ్వత మార్గాలను ఏర్పాటు చేస్తామని తెలిపిన ఎమ్మెల్యే నాయిని.ప్రతి వార్డులో స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల వద్ద పాలన కొనసాగిస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సుభిక్ష సుపరిపాలన అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంత్రివర్గం సహచర ఎమ్మెల్యేలందరం పనిచేస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ పథకాల అమలులో భేద తారతమ్యాలు లేకుండా ముందుకు వెళు_న్నామని, పరిపాలనపరమైన సలహాలు ఇవ్వాల్సిన ప్రతిపక్షాలు నిత్యం ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో నిమగ్నమై ఉందని ఎద్దేవా చేశారు. 4వ డివిజన్ పరిధిలో ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణమైన, సైడ్ డ్రైన్ ల నిర్మాణమైన, మంచినీటి మరియు విద్యుత్, కాలనిలా సుందరి కరణ పనులన్నింటినీ దశలవారీగా చేసి ప్రతి డివిజన్ నీ మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. స్థానిక సీనియార్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, నాయకులు తోట రమేష్, మొహమ్మద్ గౌస్, సోషల్ మీడియా మహేష్, శివ, తేజ, భార్గవ్ పాల్గొన్నారు.

# ఇక కాంగ్రెస్ మరింత బలోపేతం...

- మీనాక్షి నటరాజన్ నియామకంపై కవ్వంపల్లి హర్షం



**కరీంనగర్ జిల్లా,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ నియామకంపై ఆ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.మీనాక్షి నటరాజన్ నియామకంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆమె అనుభవం, నాయకత్వం ద్వారా రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా పార్టీ కొత్త ఇంచార్జి మీనాక్షీ నటరాజన్ కు పూర్తి సహకారం అందించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా కుటుంబాలు రుణపడి ఉంటాయి

- విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు
- సుధీర్ఘ న్యాయపోరాటం గెలిచింది




**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** ఉద్యోగం రావాలంటే అదృష్టం కలిసి రావాలంటారు పెద్దలు. అహోరాత్రులు కష్టపడి చదివిన చదువును వృధా చేయకుండా ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తారు నిరుద్యోగులు. 16 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం ఉద్యోగ అవకాశాలు రావటం అంటే దేవుడిచ్చిన వరం సీఎం రేవంత్ రెడ్డి మరియు విద్యాధికారులు దేవుడు రూపంలో వచ్చి మాకు కలిగించిన అవకాశం అని మేము భావిస్తాం. వీరందరికీ మా కుటుంబాలు రుణపడి ఉంటాయని ఉద్యోగ పట్టా చేతికి అందుకున్న అభ్యర్థులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీఎస్సీ 2008 ఉద్యోగ సాధన సమితి తెలంగాణ మెరుగు భాస్కర్, బైరి స్వప్నలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు దొరికిన అభ్యర్థులందరూ ఆనందంగా ఉన్నామని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 52 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వివిధ రకాల కారణాల వలన 39 మంది అభ్యర్థులు మాత్రమే ఉద్యోగాలలో జాయిన్ కావడం జరిగిందని అన్నారు. ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా నిర్వహించిన జిల్లా విద్యాధికారి మరియు అధికారులందరికీ ఉద్యోగం పొందిన అభ్యర్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

# వెజిటేరియన్ ఫ్రైడ్ మిల్లెట్స్ హొటల్‌ను ప్రారంభించిన రిటైర్డ్ సబ్ రిజిస్టర్, కవి, రచయిత పొట్లపల్లి శ్రీనివాసరావు

- అతిధులు:వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడి చెట్టి విష్ణువర్ధన్, వర్కింగ్ పార్టనర్ నూగూరి చంద్ర మోహన్







**హనుమకొండ, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):**నగరంలో వెజిటేరియన్ ఫ్రైడ్ పేరుతో మిల్లెట్స్ హొటల్ ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం హనుమకొండ అంబేద్కర్ కూడలి ప్రాంతంలో ఏర్పాటు చేసిన వెజిటేరియన్ ఫ్రైడ్ మిల్లెట్స్ హొటల్ కుడా మాజీ చైర్మన్ దండా పంతుల హరిహర ప్రసాద్, వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడి చెట్టి విష్ణువర్ధన్ తో కలిసి రిటైర్డ్ సబ్ రిజిస్టర్, కవి, రచయిత పొట్లపల్లి శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ.. నగర ప్రజలకు మిల్లెట్స్ ధాన్యంతో కూడిన అల్పాహారం, భోజనం, ద్రవ పదార్థాలతో పాటు తదితర హారపాత్రలను అందించడం శుభ పరిణామం అన్నారు. ప్రస్తుత తరుణంలో పిజ్జాలు, భర్గర్ల లాంటి జంక్ ఫుడ్ తో యువత అనారోగ్యానికి గురి అవుతుందని వాపోయారు. ప్రజలు, యు వత ఆరోగ్య కరమైన ఆహారాన్ని తీసుకోవాలని, మిల్లెట్స్ తో కూడిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యాంగా ఉండవచ్చన్నారు. సరసమైన ధరలకు ఇంటిల్లి పాది హొటల్ కు వచ్చి సంతృప్తిగా తినే విధంగా ఏసీ, నాన్ ఏసీ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు దండాపంతుల శశాంక్, వర్కింగ్ పార్టనర్ నూగూరి చంద్ర మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెజిటేరియన్ ఫ్రైడ్ మిల్లెట్స్ బేతనబట్ల నాగేంద్రప్రసాద్, ఎల్లంబట్ల రాధాకృష్ణ, అప్పె అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ గోశాల వద్ద ఉన్న శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాతా దేవాలయం మరియు రామచంద్రపురం కాశిరెడ్డిపల్లి ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, బంజారా సామాజికవర్గ ఆత్మగౌరవానికి ప్రతీకగా సేవాలాల్ మహారాజ్ జీవితం నిలుస్తుందని, ఆయన బోధనలు సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ నిస్వార్థ సేవ, ధర్మబద్ధత, సామాజిక సమానత్వం పట్ల చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా పెద్దలు, యువత, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.

# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**గంగాధర,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ లో వృక్షార్చన చేద్దాం తెలంగాణ జాతిపిత కెసిఆర్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పుదాంఈనెల 17న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా వేలాదిగా మొక్కలు నాటుదాంబిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్కం రవీంద్రనాథ్ ఠాగూర్ గంగాధర మండల కేంద్రంలో వృక్షార్చన వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఈ నెల 17వ తేదీన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత, అభివృద్ధి ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ రూపకర్త జోగినిపల్లి సంతోష్ కుమార్ గారి పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా నిర్వహిస్తున్న వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్కం రవీంద్రనాథ్ ఠాగూర్ పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదేశాలకు మేరకు ఆదివారం గంగాధర మండల కేంద్రంలో స్థానిక యువతతో కలిసి వృక్షార్చన వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు.తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నాయకుడు కెసిఆర్ గారి జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా వృక్షార్జన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుండి వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో మాజీ ఎంపీ సంతోష్ కుమార్ గారి కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా గ్రామ గ్రామాన మొక్కలు నాటి అపురూపమైన కానుకను అందజేయాలని పిలుపునిచ్చారు. అజ్జు, మధు, హరికృష్ణ,శశి కిరణ్, విజయ్, లవకుమార్, రాంకీ తదితరులు పాల్గొన్నారు.



# మాల మహానాడు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా మంజుల..



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా నాలుగోసారి యనమాల మంజుల నియామకమయ్యారు. వి.ఎల్. రాజు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు నియామక పత్రాలను దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణ స్వరూప్ కరీంనగర్లో అందించారు. తన నియామకం పట్ల సహకరించిన మాల మహానాడు నాయకులకు మంజుల కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో సిబ్బంది మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని దగ్గరకు తీశారు. అతన్ని శుభ్రం చేసి, స్నానం చేయించి భోజన వసతిని సమకూర్చి నూతన దుస్తులు అందించారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతని పేరు శ్రీనివాస్ వయస్సు 42 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.


# వివిధ గ్రామాల్లో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు




**చిట్యాల, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం తిరుమలపురం గ్రామ వాస్తవ్యులు మడిపడిగా లక్ష్మీనారాయణ గారి దశదిన కర్మలో పాల్గొని అనంతరం చిట్యాల మండల కేంద్రంలోని పిట్టల రమేష్ కూతురు అఖిల శ్రీ మరణించిగా వారి కుటుంబాన్ని, రామ్ నగర్ కాలనీ వాస్తవ్యులు ఆరేపల్లి ఎల్లయ్య గారి అంతిమయాత్రలో పాల్గొన్న చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ గారు అనంతరం గోపాలాపూర్ గ్రామ వాస్తవ్యులు మహ్మద్ రుక్మొద్దీన్ గారి కుటుంబాన్ని పరామర్శించినారు వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ మాజీ ఎంపిటిసి జంబుల తిరుపతి చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గోపాలపూర్ గ్రామ శాఖ అద్యక్షులు కొండ కృష్ణ నాయకులు శ్రీరామ్ సదయ్య గోవిందుల నాగరాజు గుండవెన రమేష్ ఏకు అనిల్ పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో ప్రజా వాణి రద్దు

**జగిత్యాల,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** జగిత్యాల కలెక్టరేట్ లో సోమవారం నాడు (17.2.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో జిల్లాలోని అధికారులు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందునప్రజావాణిరద్దుచేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.



తెలంగాణ తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు, అభివృద్ధికి పెద్దపీట

**హనుమకొండ, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు, సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోందని, ఈ విషయాలపై కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏం చేసిందో సవివరంగా రాయాలని మీడియా ప్రతినిధులను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా వేదా కాన్ఫరెన్స్ హాల్లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. ప్రశ్నలు అడగడంతో పాటు వాటి వివరణ, నిజ నిజాలను కూడా రాస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలో కి వచ్చాక తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. మరో రూ. 10 లక్షల కోట్లు రుణాల రూపంలో ఇచ్చామన్నారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని, వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి రూ.1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా, ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. 2018లో బీఆర్ఎస్ చంకలు గుద్దుకున్నారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం హనుమకొండ లో విలేఖరుల సమావేశంలో ప్రసంగించి తెలంగాణకు ఏం చేశారనే వారి నోళ్లను ఆధారాలతో సహా నిరూపించి మూయించారు. ప్రాగా టూల్స్, ఐడీపీఎల్, హెచ్ ఎంటీ, ఆల్విన్ లాంటి అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. బయ్యారం సంస్థ స్థాపించాలంటే లాభమా? నష్టమా? అనే సర్వే ప్రకారం ముందుకు వెళతామన్నారు. బయ్యారంపై కేంద్రం ప్రకటన చేయలేదన్నారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ లు చంకలు గుద్దుకున్నారని చెప్పారు. వాస్తవంగా ఆ సంస్థ రావాలనే తనకూ ఉందని, కానీ స్టీల్ లభ్యత ఉండదని తెలిసిన తరువాత ప్రజల డబ్బును నష్టం చేయలేమన్నారు. బీజేపీకి సానుకూల ఫలితాలు..తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయ, పట్టభద్రుల మూడు ఎన్నికల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మూడు స్థానాల్లో బీజేపీకి సుహృద్భావ వాతావరణం కనిపిస్తుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీకి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలను ఇవ్వబోతున్నాయని తెలిపారు. అసంతృప్తి జ్వాలలు..బీఆర్ ఎస్ పట్ల వ్యతిరేకతతో



గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారు. ఆ మార్పు రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు, రాహుల్ ప్రసంగాలతో మభ్యపెట్టడం వల్ల అధికారంలోకి వచ్చారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారంటీలు, హామీలు అమలు చేయడంలో, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో హస్తం పార్టీ పూర్తి వైఫల్యం చెందిందని, రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యా యులు, ఉద్యోగులు తమ అసంతృప్తి బాహాటంగానే వెళ్లగక్కు తున్నారు. బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా, కాంగ్రెస్ ఏడాదిలోనే అసంతృప్తి సెగలు తగుతున్నాయి. మండలి లో అన్ని సమస్యలు లేవనెత్తుతాం.. శాసన మండలి ప్రాధాన్యతను తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. సభ్యులందరినీ మూకుమ్మడిగా టీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉద్దేశ్యాలను దెబ్బతీశారు. ఈ కౌన్సిల్ ఉద్దేశ్యం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను లేవత్తుతామన్నారు. సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలతో రాజ్యాంగ నిర్మాతలు లెజిస్లేటివ్ కౌన్సిల్ కు రూపకల్పన చేశారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం, స్థానిక సంస్థల ఉద్యోగుల కోసం అదనపు అవకాశాలను కల్పించారు. వీరి నేతృత్వంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ లో శాసనసభ చట్టం చేసి పంపిస్తే దానిపైన మరింత లోతుగా విశ్లేషణ పంపిస్తే వాటిపైన విద్యావంతులు మరిన్ని సూచనలు చేసి ప్రభుత్వానికి పంపించేవారన్నారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసనమండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసీలో పనిచేసిన సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతునిస్తున్నారు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. **బీజేపీ విజయం..** సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని అన్ని సంఘాలు, ఉపాధ్యాయులు అభిమానించే వ్యక్తి అని అన్నారు. బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆశీస్సులతో విజయం సాధిస్తామన్నారు. నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీ అమలు సంవత్సరం పూర్తి అయినా కాంగ్రెస్ వైఫల్యం చెందిందన్నారు. రైతాంగ, నిరుద్యోగులు, విద్యారంగం ఏ ఒక్కటి అమలు చేయలేని నిస్సాహాయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ప్రతీ వారానికి ఒకసారి వైఫల్యాలను మళ్లించేందుకే ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని కొత్త అంశాల వైపు మళ్లిస్తూ సీఎం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పర్యటనలో మర్మం ఏమీ లేదు.. బీజేపీపై విమర్శలు తప్పా.. ప్రతీవారం ఢిల్లీకి వెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకువచ్చి మోదీ, బీజేపీలపై విమర్శలు చేయడం తప్ప ఆయన చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు అనేకమంది సీఎంలను, మంత్రులను చూశారని, పోలీసు నిర్భంధాలను, తూటాలను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కేలా వైఫల్యాల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు. హామీలపై నిలదీస్తాం.శాసనమండలిలో అడుగడుగునా కాంగ్రెస్ హామీలను నిలదీస్తాం, ప్రశ్నిస్తామని ఇప్పటివరకు ఆ పార్టీకి ఇచ్చిన సమయం ఎప్పటికో పూర్తయి పోయిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల ప్రకటన, ఫీజు రీయింబర్స్ మెంట్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు ఇవ్వలేని, బోధన కల్పించలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. టీచర్లు రిటైర్మెంట్ అయితే బెనిఫిట్స్ అందించలేని పరిస్థితుల్లో ఉందన్నారు. వేతన సవరణ కమిటీ ఇంతవరకూ ప్రభుత్వం దృష్టిలో ఆలోచించలేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం డీఎలు ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. కానీ ఈ రాష్ట్రంలో అతీగతీ లేదన్నారు. బీఆర్ఎస్ అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి కుటుంబం అంతా దోచుకున్నదని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దిశలో పాలిస్తుం దన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు అప్పుల పాలు చేశాయన్నారు. భూములు అమ్ముదాం, అప్పులపైనే ప్రభుత్వానికి దృష్టి ఉందని, హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఈ ప్రభుత్వాలకు ఒక కార్యాచరణ ప్రణాళిక, రోడ్ మ్యాప్ లేదన్నారు. ఎక్కువ రోజులు ఆరోపణలు, విమర్శలు చేసినంత మాత్రాన తెలంగాణ ప్రజల కడుపు నిండదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో దయనీయ పరిస్థితిలో ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీజేపీ ఉపాధ్యాయులకు, పట్టభద్రుకు, ప్రజలకు అండగా ఉండాలనే మూడు స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పట్టింపు, సానుభూతి, అండగా ఉండే శక్తి ఉందని అందుకే తాము పోటీలో ఉన్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఏ ఒక్క బీసీ సంఘమైన కాంగ్రెస్ వేసిన సర్వేకు ఆమోదం తెలిపారా?అని ప్రశ్నించారు. బీజేపీ కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపీ ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా? అని అడిగారు. తాము కుంభకోణాలు, అవినీతిని ఎప్పటికీ సహించబోమన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

## ప్రముఖ చిత్రకారుడు మచ్చ రవి గుండె పోటుతో మృతి



**జగిత్యాల,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** ప్రముఖ చిత్రకారుడు, సాయి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటర్స్ అధినేత మచ్చ రవి గుండె పోటుతో మృతి చెందారు. నిన్న సాయంత్రం గుండె పోటు రాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మృతి చెందారు., వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆయన పార్థివ దేహం దుర్గ టాకీస్ ప్రక్కన అపార్ట్మెంట్ లోని వారి స్వగృహంకు తరలించారు.

## ఘనంగా సంకష్ట హర చతుర్థి వేడుకలు



**జగిత్యాల,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** జిల్లా కేంద్రం లోని కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ గణేశ మందిరంలో సంకష్ట హర చతుర్థి వేడుకలలో భాగంగా ఉదయం గణపతి హెూమం జరిగింది.సంకష్ట ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులు సంకల్పం,ప్రత్యేక పూజలు జరిపి, పూజలో పాల్గొన్నారు. ఈ నాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు జనమంచి శంకరయ్య శర్మ, దేవాలయ కన్వీనర్ కోటగిరి శ్రవణ్ కుమార్, సేవా సంఘం కన్వీనర్ జిల్లా ప్రభాకర్, సేవా సంఘం కోకన్వీనర్ యాదగిరి మారుతి రావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు మాతలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు



**పరకాల, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలైన ఘటన కామారెడ్డి పల్లి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బాదావత్ అనిల్ అయినా నేను, నా డ్రైవర్ నవీన్ రోజువారి డ్యూటీలో క్రమంగా ట్రక్ వాహనం టీజీ 24 టి 1635 వాహనంలో గోదాం నుండి కూల్ డ్రింక్స్ తీసుకొని కిరాయి నిమిత్తం పరకాల వైపు వస్తుండగా కామారెడ్డి పల్లి గ్రామం వద్ద అదే సమయంలో పరకాల నుండి హనుమకొండ వైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం టిప్పర్ టీఎస్ 25 టి 3669 నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ.. తన వాహనాన్ని ఢీకొనగా.. నా డ్రైవర్ నవీన్ కు కాళ్లు చేతులు విరగగా.., అతనిని, 108 వాహనం ద్వారా హనుమకొండలోని గార్డియన్ హాస్పిటల్ కి తరలించి చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. అతివేగంగా నిర్లక్ష్యంగా టిప్ నడుపుతూ ఇంతటి నష్టాన్ని కారకుడైన గుర్తుతెలియని డ్రైవర్ పై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ. 50,000 విరాళం

**ఫరూఖ్ నగర్, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** గ్రామాల్లో ఆధ్యాత్మిక అభివృద్ధి సేవలు పెంపొందించాలని మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ కోరారు. ఫరూఖ్ నగర్ మండలం మధురాపూర్ గ్రామ పంచాయతీ మంగలిగడ్డ తండాలో ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ. 50,000 విరాళం అందజేయడం జరిగింది. స్థానిక నాయకులు బొమ్ము రంగయ్య గౌడ్ తండా వాసులకు నగదును అందజేశారు. మాది ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో విరాళం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక సేవలు పెంపొందించే విధంగా అందరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నట్టు తెలిపారు. బొమ్ము రంగయ్య గౌడ్, నక్కల శ్రీశైలం గౌడ్, భైరమోని ఆంజనేయులు ముదిరాజ్, ఈరమోని యాదయ్య ముదిరాజ్, గుణమోని శ్రీనివాస్ ముదిరాజ్, బొమ్ము శివ కుమా ర్ గౌడ్, లోక్యా నాయక్, గోపాల్ నాయక్, జై ఇందు నాయక్, రాములు నాయక్, గోపాల్ నాయక్, అంబాదాసు నాయక్, పాండు నాయక్, వెంకటేష్ నాయక్,శివ నాయక్ పాల్గొన్నారు.



## అనారోగ్యంతో సివిల్ సప్లై హమాలి మృతి

**● చితికి నిప్పు పెట్టి కొడుకులు లేని లోటును తీర్చిన చిన్న కుమార్తె**

**చిట్యాల, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఆరేపల్లి ఎల్లయ్య (55) సివిల్ సప్లై గోదాంలో గత 30 సంవత్సరాలుగా హమాలి కార్మికుడిగా పని చేస్తూనే అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఆరేపల్లి ఎల్లయ్య వృత్తిరీత్యా సివిల్ సప్లై గోదాంలో పనిచేస్తూ..కుటుంబ జీవనాన్ని గడిపేవాడు. ఈ క్రమంలో ఆయన అనారోగ్యంతో మృతి చెందాడు. మృతినికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు కాగా, ఇద్దరికీ పెళ్లిళ్లయినాయి. భార్య సివిల్ సప్లై గోదాంలో స్వీపర్ గా పని చేస్తుంది. కడు పేదరికంలో హమాలి కార్మికుడిగా కుటుంబ జీవనాన్ని వెళ్లదీసే ఎల్లయ్య మృతితో ఆ కుటుంబం వీధిపాలనట్లయింది. ఈ క్రమంలో తండ్రి చితికి నిప్పు పెట్టి కొడుకులు లేని లోటును చిన్న కుమార్తె తీర్చింది. ఆరెపల్లి ఎల్లయ్య ఏఐటీసీ సంస్థలో పనిచేస్తూ..కార్మికుల హక్కులకై అనేక పోరాటాలు చేసేవాడని తోటి కార్మికులు ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కంటనీరు పెట్టారు. ఆయన మరణ వార్త తెలియగానే సివిల్ సప్లై గోదాం ఇన్చార్జి గంగాధరి రాజు ఆయన అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఏఐటిసి అనుబంధ సంస్థల ద్వారా పరిష్కారం చేస్తామని, వారి కుటుంబానికి అండగా ఉంటామని సంబంధిత నాయకులు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సరిగోమ్ముల సురేష్, ముత్యాల మధు, ఆరెపల్లి సమ్మయ్య, కట్కూరి కుమార్, శీలపాక నాగరాజు తదితరులున్నారు.





## గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో కార్యకర్తలతో విస్తృత సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** నమ్మి ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యేకు ఓటు వేస్తే అవకాశం కోసం పార్టీ మారిండు. ఈరోజు జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామం లో గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలు సంవత్సరమైనా కూడా ఏ ఒక్కటి నెరవేరలేదని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉండాలని, కార్యకర్తలకు ఎలాంటి ఆపద ఉన్న మీకు మేము మరియు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ 6 గ్యారెంటీ హామీల అమలు జరగకపోవడం ను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. నమ్మి ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యేకు ఓటు వేస్తే అవకాశం కోసం పార్టీ మారిండు. కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడకండి, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతై కష్టపడి పని చేయండి, వచ్చేది మళ్లీ మన కేసీఆర్ పాలనలో ఏర్పడే బంగారు ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నాడేపు రత్నమాల,గ్రామ అధ్యక్షులు నాడేపు శంకర్, యూత్ అధ్యక్షులు గిరీష్, రూరల్ పార్టీ అధ్యక్షులు ఐల్నేని ఆనంద్ రావు, సీనియర్ నాయకులు గంగారెడ్డి, రాజన్న, అలాగే బిఆర్ఎస్ పార్టీ సర్వ సభ్య కుటుంబం పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు పొందిన సైనిక్ స్కూల్




**ఖానాపురం,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** భారతదేశ ప్రగతికి తోడ్పడే వ్యక్తుల లేదా ప్రాజెక్టుల లేదా సంస్థల కృషిని గుర్తించి ఇచ్చే ప్రఖ్యాత స్కోచ్ అవార్డును అశోక్ నగర్ లోని సైనిక్ స్కూల్ కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు కోసం జాతీయస్థాయిలో పలు సంస్థలు పోటీలో పాల్గొనగా ఆ కాంపిటీషన్ తట్టుకొని తమ సైనిక్ స్కూల్ అవార్డు గెలుచుకుందని తెలిపారు. ఈ అవార్డుని గిరిజన గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి ఐఏఎస్ శనివారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో జ్యూరీ చేతుల మీదుగా తీసుకోవడం తమకెంతో గర్వకారణమని తెలిపారు. త్రివిధ దళాల్లోకి గిరిజన విద్యార్థులు ప్రవేశించడంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించి, వారు సగర్వంగా ఉద్యోగ అవకాశాలు పొందే ఉద్దేశంతో అశోక్ నగర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే సుమారు 27 మంది విద్యార్థులు త్రివిధ దళాలు మరియు తెలంగాణ పోలీస్ అకాడమీలోకి ప్రవేశించడం జరిగింది అని తెలిపారు.అదేవిధంగా సుమారు 20 మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రఖ్యాత ఐఐటీలు, ఎన్ఐటీలు, ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ మరియు సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మిషన్స్ పొందారని తెలిపారు. ఈ ఫలితాలు తమ ఉపాధ్యాయ బృందం, ఆర్మీ సిబ్బంది కృషి మరియు తమ ఉన్నతాధికారుల సూచనలు మరియు సహకారం తో సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు పొందడంలో తోడ్పాటును అందించిన ఉన్నతాధికారులకు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర ,ఆర్మీ సిబ్బందికి, తల్లిదండ్రులకు, విద్యార్థులకు మరియు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జన జాతరను తలపించిన స్వదేశీ మేళా...

- ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాళ్లు....
- స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆరు రోజులు కొనసాగిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్....
- ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన....





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** స్వదేశీ సంస్థలు , వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో , దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖుల తో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాం లు , సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాం కు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి , ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు..1991 లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక , సాంస్కృతిక , ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో , స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్స హం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజా లవ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు .

# హజ్ యాత్రలో విధిగా నియమాలను,పద్ధతులను పాటించాలి

- హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రషాది
- లబ్బయిక్ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు శిక్షణ శిబిరం విజయవంతం

**కరీంనగర్,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** హజ్ యాత్ర 2025 సంవత్సరానికి వెళ్లేవారు హజ్ యాత్రలో భాగంగా కనీస నియమాలను క్రమం తప్పకుండా పాటించాలని మాస్టర్ హజ్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది సందేశం ఇచ్చారు. నగరంలోని కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో లబ్బయిక్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో మొదటి శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది హాజరై హజ్ యాత్రకు వెళ్లే వారికి పూర్తిస్థాయి నియమాలను, పద్ధతులను కూలంకషంగా వివరించారు. ల బైక్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సొసైటీల ద్వారా పొందే అటువంటి సేవలు, విమానయానం, ఇమ్రిగేషన్, వసతులు, సౌకర్యాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది..ముఫ్తి యునుస్ ఖాస్మి, హాఫిజ్ వసిముద్దీన్, మౌలాన హైదర్ అసాధి, హాఫీజ్ లయిఖ్ రహమాన్, లబ్బాయిక్ హజ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హాఖ్, ఉపాధ్యక్షుడు హాఫిజ్ ముదస్సిర్ రహమాన్, ప్రధాన కార్యదర్శి హాఫిజ్ రిజ్వాన్, సభ్యులు అబ్దుల్ కరీం జాహిద్, హాఫిజ్ లోఖ్ మాన్, హాఫిజ్ వసీం సాధఖ్, హాఫిజ్ ఫర్హాన్, మహమ్మద్ హాఫిజ్ తో పాటు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన సుమారు 200మంది హజ్ యాత్రికులు పాల్గొన్నారు.




# కరీంనగర్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు కోసం సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఇంటింటి ప్రచారం





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** కరీంనగర్– కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ తాపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపు కోసం సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ హన్మం డ్లభాస్కర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు యాద రవి లు ఆదివారం కరీంనగర్ లో ఇంటింటి ప్రచారం చేశారు రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణ కుమార్ హన్మండ్ల భాస్కర్ లు మాట్లాడుతూ మల్క కొమురయ్య గెలుపు కోసం సిపిఎస్ ఉద్యోగులు కృషి చేయాలన్నారు .ఉపాధ్యాయుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి అని అన్నారు. ఉపాధ్యాయలోకం నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నం దని మల్క కొమురయ్య భారీ మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు. సిపిఎస్ రద్దు మల్క కొమురయ్య తోనే సాధ్యమవుతుంది అని అన్నారు. ప్రతి సిపిఎస్ ఉద్యోగి కొమురయ్య గొలుపు కోసం సైనికుడిలా పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు యాద రవి శశిధర్ రవతదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గెలుపుపై ధీమా వ్యక్తం

- ముమ్మరంగా ప్రారంభించిన ప్రచారం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, మలక కొమురయ్య ల విజయానికి బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ ఇంచార్జి నాగసముద్రాల సంతోష్ పిలుపునిచ్చారు. బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ సూచన మేరకు ఎమ్మెల్సీ బూత్ ఇంచార్జి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కూటమి సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి, ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ.... ఈ నెల 27న పోలింగ్ జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు డా. చిన్నమైల్ అంజిరెడ్డి, కొమురయ్యలకు ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం హయాంలో దేశం సుభిక్షంగా అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతారని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నికల హామీలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు అలాగే నిరుద్యగులు, ప్రజల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజల వైపున బీజేపీ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందన్నారు. ప్రజలలో బీజేపీ పార్టీ పై ఉన్న నమ్మకంతో బీజేపీ అభ్యర్థుల గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మామిడి హరీష్, పండుగ లచ్చయ్య, పినకాసి అనిల్, పిల్లి గోపాల్, చింతలపల్లి శ్రీనివాస్, పండుగ శ్రీకాంత్, కొలనూర్ ముత్తక్క, చాడువాల రవి, చక్రాల కార్తిక్, పయ్యావుల బాలయ్య, దూది సుధీర్, కొల సంతోష్ గౌడ్, చిట్యాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం సర్కిల్ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి



**కాప్రా, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహం సర్కిల్ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని జిహెచ్ఎంసి అధికారులను కోరడమైనది. జ్ఞానమాల కార్యక్రమం నిర్వహణ అనంతరం అంబేద్కర్ సర్కిల్ ను చిన్నదిగా చేసి సర్కిల్ పునర్నిర్మాణం చేయటం జరుగుతున్నది. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూపు రైట్ ప్రొటెక్షన్ సొసైటీ నాయకులు మాట్లాడారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ అంబేద్కర్ స్టాచు సర్కిల్ ను చిన్నదిగా చేసి సుందరీకరణ చేస్తామని అధికారులు చెప్పడం జరిగింది. అయితే సర్కిల్ చిన్నదిగా చేస్తూ తొవ్వారు తప్ప దాని నిర్మాణ పనులు జాప్యం జరుగుతున్నది.






దానివల్ల ట్రాఫిక్కు సమస్యలు ఏర్పడుతున్నాయి. అంబేద్కర్ జయంతి నాటికి సంపూర్ణంగా పూర్తి చేయాలి. అయితే ప్రతి ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతున్నది. అంతేకాకుండా ఇక్కడ ప్రజానీకం ఏ సందర్భంలోనైనా అంబేద్కర్ విగ్రహానికి దండ వేసి నివాళులర్పించే సాంప్రదాయం దీర్ఘ కాలంగా కొనసాగుతున్నది. అందువలన త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి సుందరీ కరణ జరపవలసి ఉన్నది. అంతేకాకుండా ఈ సర్కిల్ లోనే నిలువెత్తు జాతీయ జెండా ఏర్పాటు చేయడం కూడా జరిగింది. కాబట్టి వాటర్ ఫౌంటెన్, అందమైన అలంకారాలు ఏర్పాటు చేయవలసి ఉన్నది. అందరికీ అందుబాటులో ఉండే విధంగా విగ్రహానికి పూలమాల వేసేందుకోసం నిచ్చెనను రూపుదిద్దవలసి ఉంది. ఈ పనులన్నీటిని ప్రజలకు ఇబ్బంది కలగకుండా మహనీయునికి నిరంతరాయంగా నివాళులర్పించి ఆయనను స్ఫూర్తి తీసుకోవడానికి దోహదపడే విధంగా సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ నాయకులు సిహెచ్ నాగేశ్వరరావు , ప్రభు దాస్, యాదగిరి, గగన్ కుమార్, మురారి, బిక్షపతి మాట్లాడారు.

# దేశ భవిష్యత్ కోసం అభ్యుదయ సంఘాలు కలిసి పనిచేయాలి



**హైదరాబాద్, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** దేశ భవిష్యత్తు కోసం ప్రజాసంఘాలు కలిసి పనిచేయవలసిన అవసరం ఉందని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లో సుందరయ్య భవన్ లోని షోయబ్ హాల్లో జెవివి జాతీయ అధ్యక్షు రాలు స్వరాజ్య లక్ష్మి అధ్యక్ష తన అభ్యుదయ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల భావజాల రంగంలో మార్పులు లేకుండా సమాజం అభివృద్ధి చెందాజాలదని, సమాజాన్ని పట్టి పీడిస్తున్న అనేక అంశాలలో ప్రజా సంఘాలు క్రింది స్థాయిలో పని చేయాలనీ అన్నారు. కార్యక్రమం లో జెవివి జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణాజి, జెవివి తెలంగాణ ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, తులశిరాం, ప్రసాద్, జ్యోత్స్న,రాంబ్రహం, విజ్ఞాన దర్శిని తాటి రమేష్, భాషా,ఈశ్వరలింగం, కొండల్ రెడ్డి,జిట్టా భాస్కర్ రెడ్డి,విప్లవ్, స్కైలాబ్ , వహీద్, డా. ప్రతిభా లక్ష్మి,విజయ కందుకూరి, కృష్ణ చంద్, బి బి షా పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓట్లే కీలకం...

**- విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్**



**కరీంనగర్,ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి లో జరగనున్నాయి, మొదటి నుండి ఎన్నికల విషయమై ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి... హేమాహేమీలు ఎన్నికల్లో పోటీ పడుతున్నారు, ఈ ఉమ్మడి జిల్లాలో బీసీ పట్టభద్రులు ఎక్కువగా ఉన్నందున, ఆ వర్గానికి సంబంధించిన అభ్యర్థికి గెలిచే అవకాశాలు ఎక్కువగ ఉన్నాయి. రాష్ట్ర సంక్షేమ సంఘం నేరుగానే, బీసీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు, నామినేషన్ వేసే సమయంలో, దళిత ఎమ్మెల్సీ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని, దళిత సంఘాలు ఖండించాయి, బహుజనుల మద్దతు బిసి అభ్యర్థికి ప్రకటించినట్లయితే, ప్రసన్న హరికృష్ణ గెలుపు సులభం అవుతుంధని, విచ్చలవిడి వాగ్దానాలు, లక్షలు ఖర్చు చేస్తూ విందులు వినోదాలను పట్టబద్రులు గమనిస్తున్నారనీ, ఎలాంటి వ్యక్తి అయితే మన సమస్యల్ని తీరుస్తారో అని ఆలోచిస్తున్నారు. ఇప్పటికే కొన్ని అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు, పర్యటనలు చేస్తున్నారు, అధ్యాపక ఉపాధ్యాయుల సంఘం నుండి పోకల నాగయ్య బరిలో ఉన్నారు, ఇతను కూడా బీసీ అభ్యర్థి, జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు, అధ్యాపక ఉపాధ్యాయ సంఘాల మద్దతు తనకే ఉందని చెబుతున్నారు, మెదక్, నిజామాబాద్ లలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు, ఎవరు ఎంత హంగామా చేసిన, బీసీల ఓట్లే ఎన్నికల్లో కీలకం కానున్నాయని, మా ఓట్లు మా బీసీ బిడ్డకే, రెడ్డిలకు కాదు అని బీసీ సంఘాలు బహిరంగంగానే ప్రకటించారు, ఇదే ఆచరణలోకి వస్తే, బిసి అభ్యర్థి ఎన్నికల్లో గెలుపు ఖాయమైనట్లే..

# సింగపురం ఇందిరని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, ఫిబ్రవరి 16 (తెలంగాణ తెలుగు):** టీ–పిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర గారి సోదరుడు కర్రోల భాస్కర్ ఇటీవల మృతి చెందడంతో.. ఈ విషయం తెలుసు కొని, ఆదివారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సిద్ధిపేట జిల్లా చేర్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించి అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం సింగపురం ఇందిర ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.. డబ్బులు కట్టాలని కాల్స్ వస్తున్నాయా?

**హైదరాబాద్ :** సమాజంలో సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు అదును చూసి తమ ఎత్తుగడలకు పదును పెడుతున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా సైబర్ క్రిమినల్స్ దోపిడీకి తెగబడుతున్నారు. ఇక ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మీరు ఇందిరమ్మ ఇంటికి ఎంపికయ్యారు డబ్బులు కట్టాలి అంటూ ఫోన్ కాల్స్ చేస్తూ అమాయక ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ళ పథకం పేరుతో సైబర్ నేరంఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు చేసుకున్న వారికి ఫోన్ కాల్స్ చేస్తూ.. మీరు ఇందిరమ్మ ఇల్లుకు అప్లికేషన్ చేసుకున్నారు కదా మీ పేరు ఎంపిక అయింది.. మీరు డబ్బులు కట్టాలి అని చెబుతూ లబ్ధిదారులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్ చేసి మీరు డబ్బులు కడితేనే మీకు



ఇందిరమ్మ ఇల్లు వస్తుందని లేదంటే రాదని చెబుతున్నారు. దీంతో లబ్ధిదారులు గందరగోళానికి గుర వుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ళకు డబ్బులు కట్టాలని ఫేక్ కాల్స్ఒకపక్క ప్రభుత్వం ఎవరు ఎవరికి ఒక రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, మధ్య దళారులను నమ్మవద్దని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంది. అయితే ఇందిరమ్మ ఇంటికి ఎంపికైన వాళ్ళు డబ్బులు కట్టాలని ఫోన్ కాల్స్ వస్తుండడంతో అవి నిజమైన ఫోన్ కాల్స్ నా, ఫేక్ ఫోన్ కాల్స్ నా అర్థం కాక లబ్ధిదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇక ఈ విషయాన్ని అధికారులు మరియు పోలీసుల దృష్టికి తీసుకు వెళుతున్నారు.ఈ ఫోన్ కాల్స్ పై పోలీసులు చెప్తుందిదేఅయితే పోలీసులు ఇందిరమ్మ ఇంటికి డబ్బులు కట్టాలని ఎటువంటి ఫోన్ కాల్స్ ప్రభుత్వం నుంచి రావడంలేదని, ఎవరు పొరపాటున కూడా ఈ ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని చెబుతున్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న పథకాల విషయంలో కూడా సైబర్ నేరగాళ్లు ఫ్రాడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సైబర్ క్రిమినల్స్ ఆట కట్టించడానికి రంగంలోకి దిగిన పోలీసులు వారిని పట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు.సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చెయ్యాలంటే ఇలా చెయ్యండిఎవరైనా ఇటువంటి కాల్స్ వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా ఇటీవల కాలంలో వస్తున్న ఫోన్ కాల్స్ విషయంలో అందరూ తసా్మత్ జాగ్రత్త. ముఖ్యంగా నగదు లావాదేవీలు అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ తో చెయ్యొద్దు.

## ఖమ్మం జిల్లా అంగన్వాడీ స్కూల్ లో దారుణం.. చిన్నారి అని కూడా చూడకుండా !



**ఖమ్మంజిల్లా:**ఖమ్మం జిల్లా గోపాలపురంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న అంగన్వాడి స్కూల్ లో పాపను ఆయా విచక్షణ రహితంగా కొట్టడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ దెబ్బలకు తట్టుకోలేక చిన్నారి వీపుపై వాతలు రావడమే కాకుండా జ్వరంతో అనారోగ్యం బారిన పడడంతో ఘటన వెలుగు లోకి వచ్చిం ది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చిన్నారి కుటుంబ సభ్యులు సంబంధిత ఆయాపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ దారుణ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గోపాలపురంలో నివసిస్తున్న బండ్ల వెంకటనారాయణ.. తన మనవరాలిని అంగన్వాడీ సెంటర్ 1 నందు చదుకునేందుకు పంపించారు. అయితే అక్కడ ఆయాగా పని చేస్తున్న ఖాసింబీ విచక్షణ రహితంగా పసి పాప అని కూడా చూడకుండా పచ్చిబరెకతో కొట్టింది. దీంతో చిన్నారికి ఒళ్లంతా వాతలు పడి జర్వం తగిలందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.తన మనవరాలిని కొట్టిన ఆయా సెంటర్ టీచర్ లను తక్షణమే తొలగించాలని లేదంటే సెంటర్ లో చదువుకోవడానికి పిల్లలు రావడానికి భయపడతారని వెంకటనారాయణ అన్నారు. అసలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను దండించి బెత్తంతో కొట్టె హక్కు ఎవరిచ్చారని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే అంగన్వాడీ సెంటర్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లోనే పరిస్థితి ఇలా ఉంటే.. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించాలని కోరారు.

## వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రులు వంగలపూడి అనిత, సవిత షాకింగ్ కామెంట్స్!

**విజయ నగరం:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు పైన ఏపీలో ఆసక్తికర చర్చ జరుగుతుంది .తాజాగా వల్లభనేని వంశీ అరెస్టు పైన ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్ట్ సక్రమమేనని ఆమె పేర్కొన్నారు. ఆయన అరెస్ట్ లో తనకు కర్మ సిద్ధాంతం కనిపిస్తోందని వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.వంశీ అరెస్ట్ పై హోం మంత్రి అనిత ఏమన్నారంటే వల్లభనేని వంశీ అరెస్టుకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయని కేసులు పెట్టి అరెస్టు చేసే విషయంలో జాగ్రత్తగానే పోలీసులు వ్యవహరిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇక వైసిపి నేతలు ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తా అపాయింట్మెంట్ ఇవ్వలేదని చెబుతున్నారని నిన్న డీజీపీ బిజీగా ఉండొచ్చు అంతమాత్రాన ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు అన్నారు. అయినా ఈ ఎనిమిది నెలల్లో వైసినేతలు డిజిపిని ఎన్నిసార్లు కలవలేదో చెప్పాలన్నారు.హోం శాఖకు ప్రత్యేకంగా కేటాయింపులపై వంగలపూడి



అనిత ఇక ఇదే సమయంలో విజయ నగరంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎ స్ఓ బుల్లెట్ బ్యాగ్ మిస్ కావడం దుర దృష్టకరమని దానిపై విచారణ కొనసా గుతుందని వంగలపూడి అనిత వెల్లడించారు. అయితే బడ్జెట్లో ప్రజల రక్షణే ప్రాధాన్యతగా హోం శాఖకు ప్రత్యేకంగా కేటాయింపులు రానున్నాయని వంగలపూడి అనిత పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టడం పైన ప్రత్యేక కసరత్తు చేస్తున్నామన్నారు.వంశీ అరెస్ట్ పై స్పందించిన మంత్రి సవితగత ప్రభుత్వం హోంశాఖకు సంబంధించి 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కన పెట్టిందని ఇప్పుడు తమ హయాంలో 73 పథకాలను పునరుద్ధరించామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇదిలా ఉంటే వైసిపి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు పైన మంత్రి సవిత స్పందించారు. టిడిపి పార్టీ ఆఫీస్ పై దాడి చేయడం కేసు పెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణమని ఆమె మండిపడ్డారు.మహిళలను అవమానించిన రాజ్యాలే కూలిపోయాయి: మంత్రి సవితఅసెంబ్లీలో చంద్రబాబు సతీమణిని ఘోరంగా అవమానించారని గుర్తుచేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వల్లభనేని వంశీ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సవిత పేర్కొన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పొందారని, మహిళలను అవమానించిన రాజ్యాలే కూలిపోయాయని దీనికి మన పురాణాలే సాక్ష్యమని మంత్ర సవిత గుర్తు చేశారు. జగన్ చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకొని వదిలేసాడని బాబాయి పై గొడ్డలి వేటు వేశాడని మంత్రి సవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. అమరావతి మహిళలకు సైతం నాడు అన్యాయం చేశాడని మంత్రి సవిత టార్గెట్ చేశారు.

# బీజేపీ పక్కా వ్యూహం

## నెగ్గిన వక్ఫ్ సవరణ బిల్లు

**న్యూఢిల్లీ:**భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుని ఉభయ సభలలో ఆమోదించుకుంది.భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుని ఉభయ సభలలో ఆమోదించుకుంది. దాంతో వక్ఫ్ బోర్డు సవరణలు ఇక మీదట అమలులోకి రానున్నాయి. ఇక రెండు సభలలో దీని మీద విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీని నివేదికకు ఆమోద ముద్ర పడింది. గతంలో వక్ఫ్ బోర్డు సవరణల విషయంలో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ జాయింట్ యాక్షన్ కమిటీ నివేదికను జనవరి 29న పార్లమెంట్ కి అందచేసింది.ఇక పార్లమెంట్ తొలిదశ బడ్జెట్ సమావేశాలకు చివరి రోజు అయిన ఫిబ్రవరి 13న లోక్ సభ, రాజ్యసభలలో ఈ నివేదికను ఆమోదించారు. ఈ సందర్భంగా విపక్షాలు నినాదాలు చేసి సభలో నిరసనలు తెలిపారు. తాము కొన్ని అభ్యంతరాలను బిల్లు విషయంలో తెలిపామని అలా తాము సూచించిన సవరణలను బిల్లులో లేకుండా చేసి నివేదికను ఆమోదించరాదని వారు



పట్టుబట్టారు. అయితే విపక్షాల అభ్యంతరాలు ఎలా ఉన్నా పెద్దల సభలో వక్ఫ్ బోర్డు సవరణల బిల్లు నివేదిక అమోదం పొందింది.ఇక ఈ బిల్లులో 14 సవరణలను బీజేపీ చేసింది. వాటిని యధాతథంగా నివేదికలో ఉంచారు. అదే సమయంలో కాంగ్రెస్ డీఎంకే టీఎంసీ, ఆప్, ఉద్ధవ్ ఠాక్రే శివసేన, ఎం ఐ ఎం వంటి పార్టీలు సూచించిన సవరణలను మార్పులను కమిటీ తిరస్కరించింది అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఇక వక్ఫ్ బోర్డు బిల్లుకు చేసిన కొత్త సవరణల ప్రకారం ఇక మీదట వక్ఫ్ బోర్డులలో ముస్లింలతో పాటుగా ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుని ముస్లిం వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఉభయ సభలు మాత్రం ఆమోదించాయి. దీంతో రానున్న రోజులలో వక్ఫ్ బోర్డులలో గణనీయమైన మార్పులు రానున్నాయి అని అంటున్నారు.ఇదిలా ఉంటే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు నివేదిక ఆమోదం ద్వారా బీజేపీ తన పంతం నెగ్గించుకుందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇప్పుడు వక్ఫ్ బోర్డు అయిందని, రానున్న రోజులలో గురుద్వార, చర్చిలు, ఆలయాల ఆస్తులను సైతం లక్ష్యంగా చేసుకుంటారని ఆందోళన వ్యక్తం చేసింది. ఏది ఏమైనా బీజేపీ చాలా వ్యూ హాత్మకంగా వక్ఫ్ బిల్లు సవరణలకు ఆమోదం తెచ్చుకుందని అం టున్నారు. మరి దీని అమలు ప్రభావం దాని వల్ల ఏర్పడే పర్య వసానాలు అన్నీ కూడా ఏమిటి అన్నది రానున్న రోజులలో తేలనుంది.

# ఇదేం బలుపు? స్కూల్ ఫేర్ వెల్ కు 35 లగ్జరీ కార్లతో రచ్చ ర్యాలీ



**సూరత్ నగర:**విన్నంతనే ఉలిక్కిపడటమే కాదు.. ఎంత సంపన్నులు అయితే మాత్రం మరీ ఇంత బలుపా? అన్న భావన కలుగక మానదు. ప్లస్ టూ చదువుతున్న మైనర్ కుర్రాళ్లు స్కూల్ ఫేర్ వెల్ పార్టీ వేళ.. సూరత్ రోడ్లపై రచ్చ రచ్చ చేవారు. వార్షిక పరీక్షల సందర్భంగా నిర్వహించే ఫేర్ వెల్ పార్టీని రోటీన్ కు భిన్నంగా నిర్వహించాలని భావించిన 35 మంది విద్యార్థులు వినూత్న ర్యాలీకి తెర తీశారు. తమ తల్లిదండ్రుల్ని కేసుల్లో ఇరికించారు. అసలేం జరిగిందంటే..సంపన్నులకు నిలయమైన సూరత్ లో ఒక స్కూల్ ఉంది. ఓల్పాడ్ ప్రాంతానికి చెందిన ఈ ఖరీదైన స్కూల్ కు ఇటీవల ఫేర్ వెల్ పార్టీ నిర్వహించారు. స్కూల్లో ప్లస్ టూ చదివే విద్యార్థులు ఈ పార్టీని గ్రాండ్ గా సెలబ్రేట్ చేయాలని భావించారు. ఇందుకోసం ఒక మాట అనుకొని.. తమ ఇళ్లల్లో ఉండే లగ్జరీ కార్లు (ఒక్కటి కూడా సాదాసీదా కారు లేదు) బెంజ్.. ఫోర్షే.. బీఎండబ్ల్యూ లాంటి 35 ఖరీదైన కార్లను వేసుకొని.. సూరత్ రోడ్లపై ఒక ర్యాలీ మాదిరి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు చేసిన హడావుడి.. విన్యాసాలు అన్నిఇన్ని కావు. కొందరు విద్యార్థులు డోర్ల మీద కూర్చుంటే.. మరికొందరు సన్ రూఫ్ మీద స్మోక్ గన్ లను పట్టుకొన్నారు. దారి పొడువుగా కేకలు.. అరుపులు.. కేరింతలతో రచ్చ రచ్చ చేశారు. వీరి తీరుపై సూరత్ నగర ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారం పోలీసుల వరకు వెళ్లింది.విచారణ జరిపిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 35 లగ్జరీ కార్లలో 26 కార్లను గుర్తించి..22 కార్లను సీజ్ చేశారు. మిగిలిన కార్ల కోసం వెతుకుతున్నారు. కార్లు నడిపిన మైనర్ కుర్రాళ్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేశారు. మొత్తంగా డబ్బున్న అహంకారం.. తాము ఏమైనా చేయగలమన్న తీరు ఆందోళనకు గురి చేసేదిలా ఉందని చెప్పాలి. ఈ తరహా బలుపు చర్యలపై కఠిన చర్యలు తీసుకో వటమే కాదు.. రానున్న రోజుల్లో ఆ దిశగా ఆలోచించటానికి సైతం భయపడేలా చర్యలు ఉండాలన్న మాట వినిపిస్తోంది.

# బుల్లెట్ నడిపాడని చేతులు నరికేశారు.. తమిళనాడులో ఘోరం

**తమిళనాడు :**విన్నంతనే ఉలిక్కిపడటమే కాదు.. తాలిబాన్ తరహా చర్యలకు పాల్పడిన ఈ అరాచకానికి తమిళనాడు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఒక దళిత యువకుడు తనకు ఇష్టమైన బుల్లెట్ బండిని నడపటం ఘోరమైన నేరంగా భావించటమే కాదు.. రెండు చేతుల్ని నరికేసిన అరాచక ఘటన తాజాగా చోటు చేసుకుంది. తమిళనాడులోని శివగంగ జిల్లాలో ఈ దారుణ ఉదంతం జరిగింది. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు పెట్టటం.. ముగ్గుర్ని అరెస్టు చేయటం లాంటి జరిగినా.. అసలు ఇంతటి దారుణం ఏమిటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.శివగంగ జిల్లా మేల్ పిడవూరు గ్రామానికి చెందిన అయ్యాసామి.. శివగంగలోని ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల ఇతగాడు తనకు ఎంతో ఇష్టమైన బుల్లెట్ బండి కొన్నాడు. ప్రతి రోజు తనకెంతో ఇష్టమైన బుల్లెట్ బండిని నడుపుకుంటూ కాలేజీకి పోతున్నారు. ఇతగాడి



తీరును భరించలేకపోయారు ఆ గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు ఆగ్రహంగా ఉన్నారు.జాతి తక్కువవాడివి బుల్లెట్ బండి నడుపుతావా? అంటూ రాయలేని భాషను వాడారు. అంతేకాదు.. తమ ముందే బండి ఎక్కటం.. బుల్లెట్ బండి కావాల్సి వచ్చిందా? అంటూ ఇష్టారాజ్యంగా మాట్లాడటమే కాదు.. అతగాడి మీద దాడి చేశారు. ఈక్రమంలో కత్తులతో యువకుడి రెండు చేతులని నరికేశారు. ఈ ఉదంతం షాకింగ్ గా మారింది. రెండు చేతులుతెగిన వేళలో.. చుట్టుపక్కల వారు అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లారు. వెంటనే అతడి రెండు చేతుల్ని అతికించేందుకు వైద్యులు సర్జరీ చేస్తున్నారు.బాధితుడ్ని ఆసు పత్రికి తరలించిన వేళలోనూ.. అతడి మీద దాడి చేసిన వారు అక్కడితో ఆగలేద సరికదా.. అతడి ఇంట్లోకి వెళ్లి సామాన్లను ధ్వంసం చేయటం గమనార్హం. తమ కంటే తక్కువ కులా నికి చెందిన వ్యక్తి ఖరీదైన బుల్లెట్ వాహనాన్ని కొని నడప్టా న్ని సైతం జీర్ణించుకోలేని సమాజం మన చుట్టూ ఉందన్న విష య ం అర్థమైనప్పుడు.. వెన్నులో చిన్నపాటి వణుకు రాక మానదు.

# మీకు రేషన్ కార్డు ఉందా..?

**హైదరాబాద్ :** రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం ఇస్తామని రాష్ట్రం ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. కానీ పలు కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలు నేపథ్యంలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 4. 59 లక్షల టన్నుల సన్న బియ్యం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం అధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఒక్కొక్కరికి నెలకు 6 కేజీల బియ్యం అందిస్తారు. ఇప్పటికే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సన్న బియ్యం పెడుతున్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు దారులు, విద్యార్థులు కలిపి ప్రతినెలా 2.30 లక్షల సన్న



బియ్యం అవసరం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖ వద్ద 4.59 లక్షల టన్నుల సన్న బియ్యం ఉంది. ఈ నిల్వలు రెండు నెలలకు సరిపోతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నిల్వలతోపాటు అటు సన్న వడ్ల మిల్లింగ్ కూడా జరుగుతోంది. మరోవైపు మరో రెండు నెలల్లో యాసంగి ధాన్యం సేకరణ ప్రారంభం అవుతుంది. ఈలోపు వానాకాలం సేకరించిన ధాన్యాన్ని సీఎంఆర్ చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇక రాష్ట్రంలో మొత్తం 89.98 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. 2.81 కోట్ల మంది లబ్ధి దారులు ఉన్నారు. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తారు. అయితే పంపిణీ చేసిన దొడ్డు బియ్యం ప్రజలు వినియోగించుకోకుండా రీసైక్లింగ్ కు పంపిస్తున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ విన్నర్‌కు డబ్బే డబ్బు దెబ్బకు లైఫ్ సెటిల్: ఐపీఎల్ కూడా బలాదూర్



ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు గడువు సమీపిస్తోంది. ఈ నెల 19వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుంది. మార్చి 9వ తేదీ వరకు కొనసాగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య దేశం పాకిస్తాన్‌ను తలపడనుంది న్యూజిలాండ్. మార్చి 9వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుంది.గ్రూప్స్ ఇవే..భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి.గ్రూప్-ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఇప్పటికే అన్ని దేశాల బోర్డులు కూడా తమ జట్లను ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోయే భారత జట్టును బీసీసీఐ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే.
భారీ మార్పులు చేర్పులు..ఇప్పుడీ జట్టులో భారీ మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. జట్టు స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వైదొలిగాడు. వెన్ను నొప్పి కారణంగా ఈ ప్రిస్టేజియస్ ట్రోఫీ నుంచి తప్పుకోవాల్సొచ్చిందతనికి. ఈ విషయాన్ని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. వంద శాతం ఫిట్‌నెస్‌తో లేడని పేర్కొంది. బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు లభించిందీ 15 మంది సభ్యులు గల టీమిండియా స్క్వాడ్‌లో.జైస్వాల్ కూడా..డాషింగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకొన్నాడు. రిజర్వ్ ప్లేయర్‌గా మాత్రమే జట్టులో ఉంటాడు.

ఇప్పటికే మహ్మద్ సిరాజ్, శివందుబే నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. ఇప్పుడు తాజాగా వారితో జత కట్టాడు యశస్వి జైస్వాల్. గాయం గానీ, అనారోగ్యానికి గానీ గురికాకపోయినప్పటికీ- దుబాయ్ పిచ్‌ను దృష్టిలో ఉంచుకుని బౌలర్‌ను తీసుకోవడమే దీనికి కారణం.ప్రైజ్ మనీ ఇదే..తాజాగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ విన్నర్‌కు అందించే ప్రైజ్ మనీ వివరాలను వెల్లడించింది ఐసీసీ. విజేత, రన్నరప్, సెమీ ఫైనలిస్టులు, గ్రూప్ మ్యాచ్ విజేతలు, 5, 6, 7, 8 స్థానాల్లో నిలిచిన జట్లకు ఇవ్వదలించిన ప్రైజ్ మనీ వివరాలతో కూడిన పూర్తి జాబితాను కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది. 5, 6 స్థానాలు, 7,8 స్థానాల్లో నిలిచిన జట్లకు వేర్వేరుగా ప్రైజ్ మనీ ఉంటుంది.విజేతకు 2.24 మిలియన్ డాలర్లు..విజేతకు 2.24 మిలియన్ డాలర్ల ప్రైజ్ మనీ లభిస్తుంది. రన్నరప్‌గా నిలిచిన టీమ్ 1.12 మిలియన్ డాలర్లు బహుమతి అందుకుంటుంది. సెమీ ఫైనలిస్టులు- 560,000, గ్రూప్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు- 34,000, పాయింట్ల పట్టికలో 5, 6 స్థానాల్లో నిలిచిన జట్టు- 350,000, 7, 8 స్థానాల్లో నిలిచిన జట్టు- 140,000 డాలర్ల నగదు బహుమతిని అందజేస్తుంది ఐసీసీ. పార్టిసిపేషన్ ఫీగా ఒక్కో జట్టుకు చెల్లిస్తుంది.

# ‘నో ఫ్యామిలీ’బీసీసీఐ టెన్ కమాండ్ మెంట్స్ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచే




బీసీసీఐ న్యూ రూల్స్ లో ప్రధానమైనది ఫ్యామిలీకి నో ఛాన్స్. అంటే విదేశీ పర్యటనల సందర్భంగా కుటుంబాలను దూరంగా ఉంచడం.స్వదేశంలో దారుణ పరాజయాలు.. విదేశాల్లోనూ కీలక మ్యాచ్ ల్లో ఓటములు.. స్టార్ ఆటగాళ్ల వైఫల్యాలు.. జట్టులో విభేదాలు.. అనూహ్య రిటైర్మెంట్లు.. ఇవీ ఇటీవలి కాలంలో టీమ్ ఇండియా గురించి చర్చల్లో నిలిచిన అంశాలు.. దీంతో నేరుగా రంగంలోకి దిగిన భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కఠిన ఆదేశాలు జారీచేసింది. అందరూ దేశవాళీల్లో ఆడాల్సిందేనని తేల్చిచెప్పింది. ఈ మేరకు టెన్ కమాండ్ మెంట్స్ ను తీసుకొచ్చింది.బీసీసీఐ న్యూ రూల్స్ లో ప్రధానమైనది ఫ్యామిలీకి నో ఛాన్స్. అంటే విదేశీ పర్యటనల సందర్భంగా కుటుంబాలను దూరంగా ఉంచడం. అయితే దీనిని ఎప్పటినుంచి చేపడతారనే దానిపై స్పష్టత రాలేదు. తాజాగా తెలిసినదాని ప్రకారం ఛాంపియన్స్ ట్రోఫీ నుంచే అమల్లోకి తెస్తారట. ఈ ట్రోఫీకి కూడా స్టార్ క్రికెటర్లు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లేందుకు బీసీసీఐ అనుమతించలేదు. ఫిబ్రవరి 19 నుంచి టోర్నీ మొదలుకానుండడం.. పైగా వ్యవధి మూడు వారాలే కావడంతో ఈ నిర్ణయం తీసుకుందట.బీసీసీఐ పది ఆదేశాల్లో నెల రోజుల పర్యటన ఉంటే.. అందులో ఒక వారం కుటుంబాలతో ఉండేందుకు వీలుండేది. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19-మార్చి 9 మధ్యన జరగుంది. దీంతో ఎవరికీ మినహాయింపు ఇవ్వొద్దని బీసీసీఐ నిర్ణయించింది. అప్పటికీ ఫ్యామిలీకి పర్మిషన్ ఇవ్వాలని ఓ సీనియర్ క్రికెటర్ కోరినా బీసీసీఐ ఒప్పుకోలేదట.జట్టు బస చేసే హొటల్ లో కాకుండా సహచరులతో కలిసి రూమ్ షేర్, జట్టు ప్రయాణించే బస్సులోనే అందరూ వెళ్లాలనడం, ద్వారా సంబంధాలు మెరుగ్గా ఉంటాయని బీసీసీఐ భావిస్తోంది. వ్యక్తిగత సిబ్బందికీ ఇదే వర్తించనుంది. బోర్డు తరఫున ఆటగాళ్ల డైట్ కోసం ప్రత్యేకంగా చెఫ్ లను కేటాయించనుంది.ఇంగ్లండ్ తో సిరీస్ లలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వ్యక్తిగత కార్యదర్శిని టీమ్ ఉన్నహొటల్‌లో ఉండేందుకు బీసీసీఐ అనుమతించలేదు. ఛాంపియన్స్ ట్రోఫీకీ దీనిని పాటించనున్నారు.

# నేడే ఉమెన్స్ ఐపీఎల్ ప్రారంభం.. ఫస్ట్ మ్యాచ్ ఎవరు గెలుస్తారంటే




ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఉత్కంఠ కలిగించే ఐపీఎల్ సీజన్ మళ్లీ రానే వచ్చింది. కానీ ఇది పురుషుల ఐపీఎల్ కాదు. మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ ఈ రోజు నుంచి ప్రారంభమవుతోంది. ఈరోజు రాత్రి 7:30 గంటలకు 2025 సీజన్ మొదలవుతుంది. మొదటి మ్యాచ్ గుజరాత్ జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ మధ్య గుజరాత్‌లోని వడోదర ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది.ఈసారి సీజన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. 2025 సీజన్‌లో మొదట గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు పోటీ పడతాయి. గుజరాత్ జెయింట్స్‌కు ఆష్లీ గార్డనర్ నాయకత్వం వహిస్తుండగా, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు స్మృతి మంధాన కెప్టెన్సీగా ఉన్నారు. రెండు జట్లూ సమర్థమైన ఆటగాళ్లతో సన్నద్ధంగా ఉన్నాయి. ఈ మ్యాచుల్లో భాగంగా ఆయా జట్లలో దేశంతోపాటు విదేశీ క్రీడాకారులు కూడా ఉన్నారు. క్రికెట్ అభిమానులు ఈ మ్యాచులో ఎవరు గెలుస్తారని ఆసక్తితో ఉన్నారు.ప్రత్యక్ష ప్రసారం ఎక్కడఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా డిస్నీ హాట్‌స్టార్ ద్వారా చూడవచ్చు. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. వడోదరలో జరగనున్న ఈ మ్యాచ్‌లో వాతావరణం బాగుంటుందని భావిస్తున్నారు. వర్షం పడే అవకాశం లేదు. కానీ రాత్రి సమయంలో స్వల్పంగా చలిగాలులు వీచే అవకాశం ఉంది.పిచ్ ఎలా ఉంది..ఈ క్రికెట్ స్టేడియం కోటంబి స్టేడియంగా ప్రసిద్ధి చెందింది. ఇది కొత్తగా నిర్మించబడిన మైదానం కాగా, వడోదర స్టేడియంలో ఉన్న పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి. గణాంకాల ప్రకారం మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం సులభం కానీ, రెండో ఇన్నింగ్స్‌లో ఛేజింగ్ చేయడం కష్టమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో ప్రతి జట్టు ఒకదానితో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. వడోదర స్టేడియంలో జట్లు సమానంగా పోటీపడతాయి.

# ‘బెంగళూరు’ సారథి రజత్ పటీదార్



**బెంగళూరు:** ఐపీఎల్ జట్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నూతన సారథిగా రజత్ పటీదార్ (31) నియమిత ుడయ్యాడు. గతేడాది జట్టుకు నాయకత్వం వహించిన ఫా డుప్లెసిని ఫ్రాంచైజీ వదిలేసుకోవడంతో ఈ సీజన్‌లో జట్టు పగ్గాలను ఎవరికి అప్పగిస్తారనేది సస్పెన్స్‌గా మారింది. మళ్లీ కోహ్లీకే కెప్టెన్సీ కట్టబెడతారనే ఊహాగానాలు కూడా బలంగా వినిపించాయి. కానీ, గురువారం అనూహ్యంగా పటీదార్ పేరును ఫ్రాంచైజీ యాజమాన్యం ప్రకటించింది. గత నవంబరులో బెంగళూరు అట్టిపెట్టుకున్న వారిలో రజత్ ఒకడు. దేశవాళీ టోర్నీలైన సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే ట్రోఫీల్లో మధ్యప్రదేశ్‌కు రజత్ నాయకత్వం వహించాడు. అతడు జట్టును నడిపించిన విధానాన్ని నిశితంగా గమనించామని కోచ్ ఆండీ ఫ్లవర్ చెప్పాడు. భారత జట్టు తరఫున రజత్ మూడు టెస్టులు, ఒక వన్డే ఆడాడు. కాగా, కొత్త కెప్టెన్‌కు కోహ్లీ శుభాకాంక్షలు చెప్పాడు. ‘ఈ స్థానంలో ఉండడానికి తగిన అర్హత సాధించావు. మేమంతా నీ వెనుకే ఉంటాం. నువ్వు సారథిగా ఎదగడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామ’ని వీడియో సందేశంలో విరాట్ చెప్పాడు.
రాజస్థాన్ బౌలింగ్ కోచ్‌గా బహుతులేరాజస్థాన్ రాయల్స్ స్పిన్ బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ ఆటగాడు సాయిరాజ్ బహుతులే నియమితుడయ్యాడు. లెగ్ స్పిన్నర్ అయిన బహుతులే భారత్ తరఫున రెండు టెస్టులు, ఎనిమిది వన్డేలు ఆడాడు. ముంబై, బెంగాల్, కేరళ జట్లకు అతడు మెంటార్‌గానూ పని చేశాడు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కలసి పనిచేయడానికి ఎంతో ఉత్సుకతతో ఉన్నట్టు బహుతులే చెప్పాడు.

# పంత్ ఆగాల్సిందే..వన్డేలలో జట్టు కీపర్ ఎవరో కోచ్ గౌతమ్ గంభీర్ తేల్చేశాడు



**న్యూఢిల్లీ:** వన్డేలలో జట్టు కీపర్ ఎవరో కోచ్ గౌతమ్ గంభీర్ తేల్చేశాడు. తద్వారా ఈ అంశంపై జరుగుతున్న చర్చలకు ఫుల్‌స్టాప్ పెట్టాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో కీపర్ కేఎల్ రాహులేనని స్పష్టంచేశాడు. ఈనేపథ్యంలో వన్డేలలో కీపర్ స్థానం కోసం రిషభ్ పంత్ ఎదురు చూడక తప్పదని చెప్పాడు. ఇంగ్లండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీసలో రాహుల్ కీపర్‌గా వ్యవహరించాడు. ఇక..బుధవారంనాటి ఆఖరి వన్డేలో ఐదో నెంబర్‌లో బ్యాటింగ్‌కు దిగిన రాహుల్ 29 బంతుల్లో 40 పరుగులు చేసి బ్యాటింగ్‌లోనూ సత్తా చాటాడు.
‘ప్రస్తుతానికైతే వన్డేలలో మా నెం.1 కీపర్ రాహులే. ఈమేరకు అతడు తన సమర్థతను నిరూపించుకున్నాడు కూడా. జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లున్నారు. కానీ టీమ్‌లో ఇప్పుడున్న నాణ్యమైన ఆటగాళ్ల రీత్యా చూస్తే ఇద్దరు కీపర్లను ఆడించలేం.తనకు అవకాశం లభించినప్పుడు సత్తా చాటేందుకు పంత్ సిద్ధంగా ఉండాలి’ అని గంభీర్ అన్నాడు. 2022 డిసెంబరులో ఘోర రోడ్డు ప్రమాదంలో పంత్ గాయపడిన సంగతి తెలిసిందే. దాంతో 2023 వన్డే ప్రపంచ కప్‌లో 32 ఏళ్ల రాహుల్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు.

# టాటా గ్రూప్ ఛైర్మన్‌కు అరుదైన గౌరవం.. నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటన్..



టాటా గ్రూప్ సంస్థల ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‌అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. గౌరవనీయ కింగ్ చార్లెస్‌కు కృతజ్ఞతలు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు.లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

# ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు.. కష్టపడకుండానే నెలకు రూ.70 వేలు..



జాబ్ కోసం కంపెనీల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి తిరిగి అలసిపోయారా ? ఇంట్లోనే ఉంటూ స్వ యం ఉపాధి పొందే మార్గాలేంటి అని ఆలో చిస్తున్నారా? లేకపోతే ఉద్యోగం వదిలి బిజినెస్ స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ఉన్నారా? ఐతే ఈ ఐడియా మీకోసమే.. చదువుతో పనిలేకుండా ఎలాంటి వారైనా ఈ బిజినెస్ చేయవచ్చు. జస్ట్ ఒకే ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు. నష్టపోతామనే చింతే లేదు. ఏ కష్టమూ చేయకుండా దర్జాగా ఇంట్లో కూర్చునే ప్రతి నెలా రూ.70లు సంపాదించవచ్చు.

# మహిళల ధనాధన్‌కు వేళాయె..




వడోదర: ఐపీఎల్ తరహాలోనే అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)కు రంగం సిద్ధమైంది. శుక్రవారం నుంచి మార్చి 15 వరకు ఈ మూడో సీజన్ జరుగనుంది. 2023లో తొలిసారి ఆరంభమైన డబ్ల్యూపీఎల్ గత రెండు అంచెల్లో రెండు వేదికలకే పరిమితమైంది. కానీ ఈసారి బెంగళూరు, ముంబైలకు తోడుగా వడోదర, లఖ్‌నవూ కూడా చేరాయి. ఈ నాలుగు పట్టణాల్లో మొత్తంగా 22 మ్యాచ్‌లు జరుగబోతున్నాయి. ఫైనల్ మ్యాచ్ ముంబైలో ఉంటుంది. ఇక నేటి ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. దేశవాళీ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసేందుకు ఆరంభించిన ఈ లీగ్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు యువ ప్లేయర్లు సిద్ధమవుతున్నారు. విశేషంగా రాణించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో మెరిసేందుకు ఈ వేదిక వారికి చక్కటి అవకాశంగా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ లీగ్ ద్వారానే శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్ జాతీయ జట్టులో చోటు దక్కించుకోగలిగారు. అలాగే విదేశీ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోనుండడం కూడా వారికి కలిసివచ్చే అంశం. అయితే స్టార్ ప్లేయర్లు అలీసా హీలీ, సోఫీ మోలినెక్స్, కేట్ క్రాస్ గాయాలతో తాజా సీజన్‌కు దూరమయ్యారు. ఇదిలావుండగా చాలామంది వర్ధమాన ప్లేయర్లు ఈ లీగ్‌లో ఆడుతున్నారని, భారత కెప్టెన్ హెూదాలో వారి ప్రదర్శన చూసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్టు హర్మన్‌ప్రీత్ తెలిపి ంది. ఇక ఫామ్ కోల్పోయి జట్టులో స్థానం గల్లంతయిన షఫాలీ వర్మకు ఈ లీగ్ కీలకం కానుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్‌గా తను చెలరేగితే తిరిగి జాతీయ జట్టులో బెర్త్ దక్కించుకోవచ్చు. మరోవైపు మంధాన నేతృత్వంలోని ఆర్‌సీబీకి ఈసారి టైటిల్ సులువేమీ కాదు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# తండ్రీ, కొడుకు కలిసి నటించిన 'బ్రహ్మా ఆనందం' మెప్పించిందా..



టాలీవుడ్‌కి కామెడీ కింగ్ బ్రహ్మానందం దాదాపు నాలుగు దశాబ్ధాలుగా వెండితెరపై తనదైన శైలి నటనతో ఆకట్టుకున్న ఆయన ఈమధ్యన సినిమాలు చేయడం తగ్గించారు. చాలా సెలెక్టివ్‌గా, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చేస్తున్నారు. అలా చేసిన చిత్రమ్మే 'బ్రహ్మా ఆనందం'. బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ కలిసి నటించడం, ట్రైలర్లు, టీజర్లు ఆకట్టుకోవడంతో సినిమాకు మంచి బజ్ ఏర్పడింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చిరంజీవి అతిథిగా వచ్చి సినిమా గురించి మాట్లాడటంతో మరింత హైప్ పెరిగింది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ఏ మేరకు మెప్పించింది? రాజా గౌతమ్‌కు హీరోగా కమ్‌బ్యాక్ ఇచ్చిందా? అన్నది చూద్దాం.

కథ:బ్రహ్మానందం(రాజా గౌతమ్) ఓ థియేటర్ ఆర్టిస్ట్. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోతాడు. తాత మూర్తి (బ్రహ్మానందం), కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా దగ్గర లేకపోవడంతో నాకు నేనే అన్నట్లు స్వార్థంగా బతుకుతుంటాడు. ఎప్పటికైనా పెద్ద నటుడు కావాలన్నది తన కోరిక. దాని కోసం థియేటర్ ఆర్టిస్ట్‌గా ప్రయత్నాల్లో ఉండగా తన గురువు తనికెళ్ల భరణి సాయంతో ఢిల్లీలో జరుగుతున్న కళారంగ్ మహోత్సవంలో నాటకం వేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంటాడు. అయితే ఇందులో పాల్గొనాలంటే స్పాన్సర్‌షిప్‌గా రూ.6 లక్షలు ఇవ్వాలని ఈవెంట్ ఆర్గనైజర్ డిమాండ్ చేస్తారు. స్నేహితుడు గిరి (వెన్నెల కిశోర్)పై ఆధారపడి బతికే అతనికి ఆరు లక్షలు పుట్టడం కష్టం అవుతుంది. సరిగ్గా అప్పుడే వృద్ధాశ్రమంలో ఉండే తన తాత మూర్తి అలియాస్ ఆనంద రామ్మూర్తి (బ్రహ్మానందం) తన పేరు మీద ఊర్లో కొంత భూమి ఉందని, తాను చెప్పినట్లు చేస్తే అది తనకు ఇస్తానని ఊరికి తీసుకెళ్తాడు. అక్కడికి వెళ్లాక ఏం జరిగింది? తాను చెప్పినట్లుగా పెట్టాడు.

# భాగ్యశ్రీ బోర్సేకు కీర్తి 'కాంత' కనకం




హిందీలో చేసిన రెండు సినిమాల కంటే... తెలుగులో నటించిన ఒకే ఒక్క చిత్రం 'మిస్టర్ బచ్చన్'భాగ్యశ్రీ బోర్సేసూపర్ క్రేజ్ వచ్చింది. ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది కానీ ఒక వేళ హిట్ అయిఉంటే... అమ్మడు ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్ అయిపోయి ఉండేది. అయినా... ఇప్పుడు కూడా భాగశ్రీ బోర్సే క్రేజ్ కు కొదవ లేదు. తొలి చిత్రం పరాజయం పాలైనా... భాగ్యశ్రీ చేసిన అందాల విందుకు ఫిదా అయిన దర్శక నిర్మాతలు కొన్ని అవకాశాలు ఇచ్చారు. నిజానికి 'మిస్టర్ బచ్చన్' పాటలను చూసి చాలామందికి భాగ్యశ్రీ బోర్సే మీద గురి కుదిరింది. తప్పకుండా శ్రీలీల తరహాలో ఆరేడు ఛాన్స్ లు వస్తాయని అనుకున్నారు. కానీ ఆమెకు కేవలం రెండే అవకాశాలు దక్కాయి. అయితే... అవి ప్రాధాన్యం ఉన్న సినిమాలు కావడం విశేషం. రామ్ పోతినేని సరసన అతని 22వ చిత్రంలో భాగ్యశ్రీ నాయికగా నటిస్తోంది. దీనిని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. అలానే పాన్ ఇండియా మూవీ 'కాంత'లోనూ భాగశ్రీ బోర్స్ హీరోయిన్ గా చేస్తోంది.సినిమాలో దుల్కన్ సల్మాన్ కథానాయకుడు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. దీనిని రానా దగ్గుబాటి దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ దీనిని నిర్మిస్తున్నారు. 1950 నాటి మద్రాస్ నేపథ్యంలో 'కాంత' సినిమా తెరకెక్కుతోంది. రామ్ మూవీలో మహాలక్ష్మీగా ట్రెడిషనల్ లుక్ లో కనిపించబోతున్న భాగ్యశ్రీ బోర్సే... 'కాంత'లో అంతకు మించిన సంప్రదాయ బద్ధమైన పాత్రను చేస్తోంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఈ రెండు సినిమాలు విడుదలైన మంచి ఆదరణ పొందితే... తెలుగులోనే కాదు దక్షిణాదిలోనూ భాగ్యశ్రీ బోర్సేను ఇక ఆపేవారు ఉండరు. రామ్ సినిమా మాట ఎలా ఉన్నా, 'కాంత' మూవీతో ఆమెకు కీర్తి, కనకం బాగానే దక్కుతాయనని టాలీవుడ్ టాక్. చూడాలి మరి అమ్మడి అదృష్టం ఎలా రాసి ఉందో

# శంభాజీ జీవిత కథ 'ఛావా' ఎలా ఉందంటే

పీరియడ్ మూవీస్ అంటే చాలు పాత చిత్రాలలో తమకు నచ్చిన కాస్ట్యూమ్ డ్రామాస్ ను ఎంపిక చేసుకొని, వాటి బాటలోనే పయనించాలని ప్రయత్నిస్తున్నారు మన దర్శకనిర్మాతలు. ఆ కోవకు చెందిన చిత్రమే 'వేలంటైన్స్ డే' కానుకగా విడుదలైన బాలీవుడ్ పీరియడ్ మూవీ 'ఛావా' ఈ సినిమాను చూస్తే గతంలో మనం చూసిన పలు పీరియడ్ మూవీస్ గుర్తుకు రాకమానదు. మరాఠా యోధులకు అత్యంత పూజనీయుడు ఛత్రపతి శివాజీ. ఆయన తనయుడు ఛత్రపతి శంభాజీ గాథతో 'ఛావా' చిత్రం తెరకెక్కింది. 'ఛావా' అంటే సింహం బిడ్డ అని అర్థం! శివాజీ సింహం అని మరాఠాలు భావిస్తారు. అందువల్ల శంభాజీని 'ఛావా' అని పిలిచేవారట. 'లుకా చుప్పీ'తో దర్శకునిగా మంచి మార్కులు సంపాదించుకున్న లక్ష్మణ్ ఉటేకర్ తన 'జర హట్కే జర బచ్కే' హీరో విక్కీ కౌశల్ తో తెరకెక్కించిన చిత్రం 'ఛావా'. రష్మిక మందన్న నాయికగా నటించడం విశేషం! గత సంవత్సరం 'స్త్రీ-2' బ్లాక్ బస్టర్ హిట్ పట్టేసిన దినేశ్ విజాన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. పబ్లిసిటీ లో 'స్త్రీ-2' మేకర్స్ నుండి వస్తోన్న సినిమా అంటూ టముకు వేశారు. బాలీవుడ్ హీరో అజయ్ దేవగణ్ వ్యాఖ్యానంతో 'ఛావా' కథసాగుతుంది.

ఛత్రపతి శివాజీ అనంతరం ఆయన తనయుడు శంభాజీ అధికారం చేపట్టడం, ఆ తరువాత పలు యుద్ధాలు చేసి హిందూ సామ్రాజ్య విస్తరణకు పూనుకోవడం అన్నవి చరిత్ర చెబుతున్న అంశాలే. వాటినే ఆధారం చేసుకొని 'ఛావా' కూడా



తెరకెక్కింది. మొఘల్ సామ్రాజ్యాధినేతలకు ఛత్రపతి శివాజీ వెన్నులో చలి పుట్టించాడని అందరికీ తెలుసు. అతని మరణానంతరం మరాఠా రాజ్యాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవాలని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆశిస్తాడు. తనకున్న పరిధిలోనే శంభాజీ మొఘల్ సేనలను తరిమికొట్టడమే కాదు చుట్టూ కూడా మొఘల్ వ్యతిరేక రాజ్యాన్ని విస్తరిస్తూ పోతాడు. ఔరంగజేబు శంభాజీకి ఓ ప్రతిపాదన పంపుతాడు. ఇస్లామ్ స్వీకరించి, తన సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తే యథేచ్ఛగా మరాఠా రాజ్యాన్ని శంభాజీ ఏలుకోవచ్చునన్నదే ఆ ప్రతిపాదన. అందుకు శంభాజీ ప్రతిగా ఔరంగజేబ్ కూతురును తనకిచ్చి పెళ్ళి చేస్తే అప్పుడు ప్రతిపాదనను అంగీకరిస్తానని సమాధానమిస్తాడు. దాంతో పోరాటం తప్పదు. చివరకు శంభాజీ పంతం ఏమైంది? ఔరంగజేబ్ ఏం చేశాడు? అన్న అంశాలతో కథ సాగుతుంది.

విశ్లేషణ:శివాజీ తనయుడు శంభాజీ జీవితంపై విభిన్న కోణాల్లో కథ వినిపిస్తుంది. అయితే శివాజీ సావంత్ రాసిన 'ఛావా' ఆధారంగానే ఈ సినిమా తెరకెక్కింది. దానికి కొన్ని మార్పులూ చేర్పులూ జరిగాయి. రిషి విర్మానీ, ఓంకార్ మహాజన్ తో కలసి దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ స్క్రీన్ ప్లే రూపొందించారు. కథ నడచిన పంథా చూస్తే ఆ మధ్య వచ్చిన పీరియడ్ మూవీ 'పద్మావత్', అంతకు ముందు వచ్చిన 'జోధా అక్బర్' వంటి సినిమాలు గుర్తుకు రాకమానవు. ఇక క్లయిమాక్స్ లో మొఘల్ రాజకుమారి నిస్సా బేగమ్ సన్నివేశాలు చూస్తే మెల్ గిబ్సన్ తెరకెక్కించిన 'ద ప్యాషన్ ఆఫ్ క్రైస్ట్' పతాక సన్నివేశాలూ స్ఫురిస్తాయి. ఈ సినిమాకు ఎ.ఆర్.రహమాన్ బాణీలు ప్రాణం పోశాయనే చెప్పాలి. రిషీ విర్మానీ, ఇర్షాద్ కామిల్ కలసి రాసిన సంభాషణలు 'అనార్కలి, మొఘల్ ఏ ఆజమ్' సినిమా ఫక్కీని గుర్తు చేస్తాయి. నటీనటుల్లో విక్కీ కౌశల్ అందరికన్నా మంచి మార్కులు పోగేసుకుంటాడు. మిగిలినవారు కూడా తమకు లభించిన పాత్రలకు న్యాయం చేయడానికి తపించారు. మొఘల్ రాకుమారి పాత్రలో దయానా పింటీ నటన ఆకట్టుకుంటుంది. రాణి పాత్రలో రశ్మిక తనదైన బాణీ పలికించింది. ఔరంగజేబ్ పాత్రలో అక్షయ్ పడుతుంది.

# అలా ఉంటే జీవిత భాగస్వామిని కోల్పోవాల్సి వస్తుంది

## : సమంత



దక్షిణాది బ్యూటీ సమంత గురించి పరిచయం అవసరంలేదు. ఆమె గురించి దేశంలోనే తెలియనివారు లేరు. ఎందుకంటే బాలీవుడ్ హీరోయిన్లను కూడా తోసిరాజని రెండు సంవత్సరాల నుంచి ఒక్క సినిమా చేయనప్పటికీ దేశంలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా చెలామణి అవుతోంది. ఇటీవలే వచ్చిన సిటాడెల్ రీమేక్ వెబ్ సిరీస్ హనీబన్నీతో ఆకట్టుకుంది. వరుణ్ ధావన్ తో కలిసి యాక్షన్ సన్నివేశాల్లో నటించి ఓహో అనిపించింది. ప్రస్తుతం మాఇంటి బంగారం పేరుతో ఓ సినిమా, రక్త్ బ్రహ్మాండ్ పేరుతో ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. నాగచైతన్యతో విడిపోయిన తర్వాత ఇటీవలి కాలం నుంచి ఎక్కువగా ముంబయిలోనే నివసిస్తోంది. హైదరాబాద్ రావడం తగ్గించేసింది. అందుకు తగినట్లుగానే ఆమెకు తెలుగులో అవకాశాలు రావడంలేదా? లేదంటే తానే ఒప్పుకోవడంలేదా? అనేది తెలియాల్సి ఉంది.అలా వెళ్లడం సాధారణమైన విషయం కాదునాగచైతన్యతో చేసింది.

# విశ్వక్ సేన్ 'లైలా' ఎలా ఉందంటే..



గత యేడాది విశ్వక్ సేన్ నటించిన మూడు సినిమాలు విడుదలయ్యాయి. మూడూ భిన్నమైన నేపథ్యం కలిగిన సినిమాలే! 'గామి' విడుదల ఆలస్యమైనా... ఆ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వచ్చిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అతనిలోని మాస్ కోణాన్ని మరోసారి బయటపెట్టింది. మూడో చిత్రంగా 'మెకానిక్ రాకీ' వచ్చింది. చిత్రం ఏమిటంటే... ఈ మూడు సినిమాలు కమర్షియల్ గా పెద్దంత విజయాన్ని సాధించలేదు. ఈ నేపథ్యంలో విశ్వక్ సేన్ నటించిన 'లైలా మూవీ వేలెంటైన్స్ డే కానుకగా విడుదలైంది. మరి మాస్ కా దాస్ అమ్మాయి వేషం వేసిన ఈ సినిమాను జనాలు ఆదరించారో లేదో తెలుసుకుందాం.సోనూ (విశ్వక్ సేన్) ఓల్డ్ సిటీలో బ్యూటీ పార్లర్ నడుపుతూ ఉంటాడు. ఆ చుట్టుపక్కల ఉండే లేడీస్ అంతా అక్కడికే వస్తుంటారు. వాళ్ళందరికీ అవసరం అయితే తనవంతుగా చేస్తుంటాడు సోనూ. ఒకసారి అటుగా వచ్చిన జెన్నీ (ఆకాంక్ష శర్మ)ని చూసి... తొలిచూపు ప్రేమలో పడతాడు. అదే ఏరియాలో ఉండే ఎస్.ఐ. శంకర్ (పృథ్వీ)కి, కబేళాను నిర్వహించే రుస్తుం (అభిమాన్యు సింగ్)కు ఊహించని విధంగా సోనూ శత్రువు అయిపోతాడు. ఇది చాలదన్నట్టుగా అతను చేసిన ఓ మంచి పని చివరకు అతన్ని అరెస్ట్ చేసేందుకు కారణం అవుతుంది. తల్లి చివరి జ్ఞాపకంగా మొదలెట్టిన బ్యూటీ పార్లర్ ను రుస్తుం అనుచరులు ధ్వంసం చేస్తారు. మరోవైపు ఎస్.ఐ. శంకర్ తప్పుడు కేసులో సోనూ ను అరెస్ట్ చేయడానికి తిరుగుతుంటాడు. ఈ టైమ్ లో గత్యంతరం లేక సోనూ... లైలా గా వేషం మార్చుకుని తిరిగి రంగంలోకి దిగుతాడు. సోనూ కోసం వేట మొదలెట్టిన శంకర్, రుస్తుం.. ఇద్దరూ లైలాను చూసి మోహిస్తుంటారు. వారితో ఉన్న వైరానికి సోనూ ఎలా ఫుల్ స్టాప్ పెట్టాడు? తన మీద పెట్టిన తప్పుడు కేసుల నుండి ఎలా తప్పించుకున్నాడు? అనేది మిగతా కథ.మన హీరోలు చాలామంది సరదాగా కొన్ని సినిమాల్లో అమ్మాయిల గెటప్స్ లో కనిపించారు. కొందరు స్టార్ హీరోలు కథానుగుణంగా లేడీ గెటప్స్ లో కనిపించి ప్రేక్షకులను, ఫ్యాన్స్ ను మెప్పించారు. ఇక నరేశ్ 'చిత్రం భళారే విచిత్రం' సినిమాలో లేడీ గెటప్ తో ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయాన్ని అందుకున్నాడు. కమల్ హాసన్ 'భామనే సత్యభామనే లో, రాజేంద్ర ప్రసాద్ 'మేడమ్'లోనూ ఎక్కువ శాతం లేడీ గెటప్ లోనే కనిపించారు. విశ్వక్ సేన్ 'లైలా' సినిమా చూస్తే ఇవన్నీ కళ్ళ ముందు మెదులుతాయి. విశ్వక్ లేడీ గెటప్ వేయడం అనేది తప్ప మరో కొత్త పాయింట్ ఏదీ ఇందులో లేదు. హీరోలు తమ మీద అభాండాలు పడినప్పుడు మారువేషంలో, జనాలకు కనిపించకుండానో తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటారు. అలా కాకుండా హీరోకి లేడీ గెటప్ వేసి... ఆ పనిని ఇందులో దర్శకుడు చేశాడు. రాసుకున్న కథలో గానీ, తీసిన విధానంలో గానీ ఎలాంటి కొత్తదనం లేదు. పాటల బాణీలు, నేపథ్య సంగీతం చెప్పుకోదగ్గవి కాదు. ఇందులో టైటిల్ సాంగ్ ను విశ్వకే సేనే రాశాడు. పెంచలదాస్ రాసిన 'ఓహో రత్తమ్మా' పాట ఉన్న వాటిలో కాస్తంత బెటర్ సాంగ్. హీరో, హీరోయిన్ల ఇంట్రడక్షన్ సీన్స్, లవ్ సీన్స్, హీరో, విలన్ మధ్య వచ్చే సీన్స్... అన్నీ పరమ రొటీన్ గా ఉన్నాయి.

# అజయ్ భూపతి చేతుల మీదుగా 'నా లవ్ స్టోరీ' ఫస్ట్ లుక్



మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్ల పై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న 'నా లవ్ స్టోరీ' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను 'ఆర్ఎక్స్ 100' దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ చిత్రానికి వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. మోహిత్ పెద్దాడ కథానాయకుడు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం అజయ్ భూపతి మాట్లాడుతూ... ఈ చిత్ర దర్శకుడు "వినయ్ గోను, నేను ఆర్జీవీ గారి దగ్గర అసిస్టెంట్స్ గా వర్క్ చేశాం. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్ ను లాంచ్ చేయడం నాకు చాలా హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్ గా ఉంది. స్టూడెంట్స్ హాస్టల్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ఒక కొత్త తరహా ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.దర్శకుడు వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని దర్శక నిర్మాతలకు, చిత్ర యూనిట్ శుభాకాంక్షలు తెలియజేశారు. మార్చి నెల మొదటి వారం నుంచి ఈ చిత్రం తొలి షెడ్యూల్ షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలియచేసారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ.."ఏం మాయ చేసావే లాంటి మ్యూజిక్ లవ్ స్టోరీకి సంగీతం అందించాలని ఎప్పటినుంచో అనుకుంటున్న నాకు డైరెక్టర్ వినయ్ గారి అందమైన ప్రేమ కథకు అద్భుతమైన సంగీతాన్ని అందిస్తానని... మళ్లీ వచ్చే ప్రేమికుల రోజున ఉందని అన్నారు

# పిచ్చివాడిలా ప్రేమిస్తున్నా.. నీ గుండె చప్పుడు అవుతాను..

బాలీవుడ్ అందాల తార జాక్వలైన్ ఫెర్నాండేజ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. వాలంటైన్స్ డేను పురస్కరించుకొని బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు.. జైలు శిక్ష అనుభవిస్తోన్న నేరగాడు సుఖేశ్ చంద్రశేఖర్ ప్రేమలేఖ రాశాడు. మరో జన్మంటే ఆమె హృదయంగా పుట్టాలనుందని అన్నాడు. ఆమెకు ప్రైవేట్ జెట్‌ను కానుకగా ఇస్తున్నట్లు చెప్పాడు. "బేబీ.. హ్యాపీ వాలంటైన్స్ డే ఈ సంవత్సరం మనకు ఎంతో సానుకూలంగా, ప్రత్యేకమైన విషయాలతో ప్రారంభమైంది. జీవితాంతం ప్రేమికుల రోజును మనం సెలబ్రేట్ చేసుకోవడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాం.జాకీ.. నిజంగానే నాకు నువ్వంటే ఎంతో ఇష్టం. ఈ ప్రపంచంలోనే అద్భుతమైన ప్రియురాలివి. పిచ్చివాడిలా నిన్ను ప్రేమిస్తున్నా. వృత్తిపరమైన పనుల రీత్యా నువ్వు వివిధ దేశాలకు ప్రయాణిస్తుంటావు. అందుకే నీకు ఒక ప్రైవేట్ జెట్‌నుకానుకగా ఇస్తున్నా. నీ పేరులోని తొలి అక్షరాలు ఆ జెట్‌పై రాసి ఉంటాయి. అదే విధంగా నీ పుట్టిన రోజు తేదీతో రిజిస్ట్రేషన్ నంబర్ తీసుకున్నా. ఈ జెట్‌లో ఇకపై నీ ప్రయాణాలు సౌకర్యంగా జరుగుతాయి. నాకున్న కోరిక ఒక్కటే. నాకంటూ మరో జన్మ ఉంటే.. నీ హృదయంగా పుటాలని ఉంది. ఆవిధంగా నీ గుండె చప్పుడు అవుతా. నీలాంటి అందమైన, అద్భుతమైన మనిషిని ప్రియురాలిగా




కలిగినందుకు ఈ భూమ్మీద నేను అదృష్టవంతుడిని" అని సుఖేశ్ రాసుకొచ్చాడు.సుఖేశ్ చంద్రశేఖర్ 2020 జూన్ నుంచి మే 2021 వరకు మొబైల్ ఫోన్లు, వాయిస్ మాడ్యూలర్లు వినియోగిస్తూ ర్యాన్‌బ్యాక్సీ మాజీ యజమాని శివీందర్ సింగ్ భార్య అదితి సింగ్‌కు ఫోన్లు చేశాడు. లా సెక్రటరీ అనూప్‌కుమార్‌గా పరిచయం చేసుకొన్నాడు. ఆమె భర్తకు బెయిల్ ఇప్పిస్తానని రూ.200 కోట్లకుపైగా వసూలు చేశాడు. ఈ కేసులో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.

# తీవ్ర విషాదంలో నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్..



ప్రముఖ నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అనారోగ్యంతో ఆయన తండ్రి రవీంద్రన్ నరసింహన్ కన్నుమూశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా రాహుల్ ప్రకటించారు. ఈ మేరకు ఇన్ స్టాగ్రామ్ లో మూడు రోజుల క్రితం నాన్న చనిపోయారని తెలిపారు. మీరు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది.. ఆ బాధను మాటల్లో చెప్పలేను అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.అలానే ఈ సందర్భంగా తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని రాహుల్ గుర్తు చేసుకున్నారు. నాన్న కష్టపడి పనిచేసేవారు, నిజాయితీపరులుగా మంచి జీవితాన్ని గడిపారని రాసుకొచ్చారు. మీరూ ఎప్పటికీ మా జ్ఞాపకాలలో సజీవంగా ఉంటారు.. ఎప్పటికీ మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉంటాను అని తెలిపారు. చి.ల. సౌ సినిమాకు కథ రాస్తున్నప్పుడు ఓ లైన్ రాశాను. అది ఎప్పుడు నా మనసుకి దగ్గరగా అనిపిస్తుంది. నాన్న ఉన్నారు లే, చుస్కుంటారు అనే మాటకి విలువ నాన్నని కొల్పోయిన వాళ్ళకే మాత్రమే తెలుసు.. నాకు అది ఈరోజు అర్థమవుతుంది అంటూ ఎమోషనల్ అయ్యారు.ఇక ఈ క్రమంలోనే రాహుల్ సన్నిహితులు, పలువురు ప్రముఖులు సైతం అర్పిస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656